మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

### అమెరికా నుంచి ఫోన్‌లో మంత్రులతో మాట్లాడిన హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** ధాన్యం కొనుగోళ్ల వేగం పెంచాలని, పొద్దుతిరుగుడు కొనుగోలు వెంటనే చేపట్టాలని మంత్రులు తుమ్మల, పొన్నంలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అమెరికా నుంచి ఫోన్‌చేసి మంగళవారం మాట్లాడారు. 40 రోజులుగా పొద్దు తిరుగుడు రైతులు కేంద్రాల వద్ద పడిగాపులు పడుతున్నారని మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. జొన్నల పంట కొనుగోలు వెంటనే ప్రారంభించాలన్నారు. వేగంగా ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో నగదు జమ చేయాలన్నారు. అమెరికాలో ఉన్న రైతుల ఇబ్బందులను తెలుసుకొని మంత్రులతో, అధికారులతో ఫోన్‌లో మాట్లాడి రైతుల ఇబ్బందులను వారి దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగానే రైతులు రోడ్ల మీదకు వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ హైమావతితో మాట్లాడుతూ మిల్లర్లను ఎప్పటి కప్పుడు అప్రమత్తంచేసి కొనుగోళ్ల వేగం పెంచాలని కోరారు. వర్షాలు మొదలైతే కేంద్రాల్లోని ధాన్యం తడిసి ముద్ద అవుతుందని దీంతో రైతులు నష్టపోతారని సూచించారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్

**అల్లాదుర్గం, మే 19, ప్రభాతవార్త:** మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ సూచించారు. మండల పరిధిలోని చిల్వర గ్రామంలో మొక్క జొన్నల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధరను పొందాలని మధ్య దళారులకు ధాన్యం అమ్మి ఆగం కావొద్దన్నారు. క్వింటాళు మొక్క జొన్నలకు నైజ 2400 ప్రభుత్వం అందచేస్తోందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అల్లాదుర్గం సబ్ డివిజన్ పరిధిలోని టేక్మాల్, రేగోడ్, పెద్దశంకరంపేటతోపాటు అల్లాదుర్గం మండలాల రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కరుణాకర్, సొసైటీ చైర్మన్ దుర్గారెడ్డి, సొసైటీ సీఈఓ శివగౌడ్, సర్పంచ్ శశిధర్‌రెడ్డి, నాయకులు అంజాగౌడ్, సాయిబాబా పాల్గొన్నారు.



మెదక్ జోగిపేట ప్రధాన రహదారిపై రాస్తారోకో చేస్తున్న రైతులు

# రోడ్డెక్కిన అన్నదాత..

### రాస్తారోకోతో నిలిచిపోయిన వాహనాలు

**చిలిపిచెడ్, మే 19 ప్రభాతవార్త :** ధాన్యం తరలించేందుకు లారీలు ఏర్పాటు చేయడం లేదని మంగళవారం మండల పరిధిలోని చిట్కూల్ రైతులు రోడ్డు ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. దీంతో మెదక్ జోగిపేట ప్రధాన రహదారిపై ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. ధాన్యం తరలింపులో లారీలు ఏర్పాటుచేయడంలో అధికారులు విఫలం అయ్యారని, లారీలు రాకపోవడంతో కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం బస్తాలు రాత్రి కురిసిన వర్షానికి తడిసిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు పేరుకుపోతుండగా, వాటిని తరలించేందుకు లారీలు అందుబాటులోలేక రైతులు రోడ్డెక్కే పరిస్థితి నెల కొందని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసు కొచ్చిన రైతులు రాత్రింబవళ్లు అక్కడే కాపలా కాస్తున్నామన్నారు. తూకం పూర్తైన ధాన్యాన్ని మిల్లులకు తరలించకపోవడంతో కొత్తగా వచ్చిన ధాన్యానికి స్థలం లేక కేంద్రాలు కిక్కిరిసిపోయాయని వాపోయారు. లారీలు సరిపడా ఏర్పాటు చేయడంలో అధికారుల వైఫల్యం కారణంగా సమస్య మరింత తీవ్రమైందని రైతులు ఆరోపిస్తున్నారు. హమాలీలు, వాహనాల కొరతగా ఉండటంతో లోడింగ్ పనులు నెమ్మదిగా సాగుతున్నాయని, ధాన్యం తరలించిన లారీలు మిల్లులలో బస్తాలు దింపుకోవడంలేదని దీంతో మిల్లువద్ద పదుల సంఖ్యలో లారీలు నిలిచి పోతుండడంతో లారీల కొరత ఏర్పడిందని, నిర్వాహకులు నచ్చజేప్పే ప్రయత్నం చేసినప్పటికి రైతులు వినకపోవడంతో విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రైతులను నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. లారీలు కేంద్రానికి సమకూరుస్తానని తెలపడంతో శాంతించిన రైతులు నిరసనను విరమించారు.

**ధాన్యం కొనుగోలు చేయడం లేదని..**



పుల్లూరు రహదారిపై బైటాయించి ఆందోళన చేస్తున్న రైతులు

**సిద్దిపేట రూరల్, మే 19,ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోలు చేయడంలో అధికారులు, ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుండడంతో ఆగ్రహించిన రైతులు మంగళవారం రోడ్డెక్కి ఆందోళనకు దిగారు. సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు స్టేజీ వద్ద మంగళవారం రైతులు రోడ్డుపై బైటాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా జిల్లా కలెక్టర్ రావాలంటూ నినాదాలు చేశారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చి రోజులుగడిచిపోతున్నా కొనుగోలు చేసే నాథుడు లేడని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు పడే అవకాశం ఉన్నందున్న వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు రోడ్డుపై బైటాయించడంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలిగింది. ఆందోళనకు బిఆర్ఎస్ నాయకులు సంఘీభావం ప్రకటించారు.

**మన్నెవార్ జలాల్పూర్‌లో...**



ధర్నా చేస్తున్న రైతులు

**వెల్దుర్తి, మే 19, ప్రభాతవార్త:** ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని మండలంలోని మన్నెవార్‌జలాల్పూర్ గ్రామానికి చెందిన రైతులు రోడ్డుపై ధర్నా నిర్వహించారు. మంగళవారం ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలంటూ ధర్నా నిర్వహించారు. గ్రామానికి 25 లారీల వడ్లు ఉండగా ఇప్పటివరకు రెండు లారీలను ప్రభుత్వం కొనుగోలు చేసిందని ఆగ్రహించిన రైతులు వెల్దుర్తి నర్సాపూర్ ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. రైతులు ఆందోళన చేయడంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న తహసీల్దార్ శ్రీనివాస్ ఎస్ఐ రాజు సంఘటనా స్థలానికి చేరుకొని త్వరలో లారీలను తెప్పించి పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విర మించారు.

**గజ్వేల్-చేగుంట రహదారిపై...**

**రాయపోల్, మే 19 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని వీరనగర్ గ్రామానికి చెందిన రైతులు ఐకెపి ద్వారా వడ్లు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం గజ్వేల్-చేగుంట ప్రధాన రహదారిపై పెద్దఎత్తున రాస్తారోకో నిర్వహించారు. రైతన్నలు రోడ్డుపై బైఠాయించి సుమారు రెండు గంటల పాటు ధర్నా చేపట్టడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కొనుగోలు కేంద్రం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్క లారీ కూడా రాలేదని, దీంతో కేంద్రంలో ధాన్యం కుప్పలు కుప్పలుగా పడిఉన్నాయని, ఈ విషయంపై పలుమార్లు ఐకెపి అధికారులకు చెప్పినా ప్రయోజనం లేకపోయిందని, దీంతో తాము రోడ్డెక్కి ధర్నా చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా వీరానగర్ వద్ద రైతులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న తొగుట సిఐ లతీఫ్ ఫోన్ ద్వారా అక్కడి రైతులతో మాట్లాడి లారీలు తొందరగా వచ్చే విధంగా సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని, రైతులకు సరిపడా లారీలను అందించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన కార్యక్రమాన్ని విరమించారు.



గజ్వేల్-చేగుంట రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

# గుమ్మడిదల సమగ్రాభివృద్ధికి సహకరిస్తా

### కార్మిక ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్‌వెంకటస్వామి



గుమ్మడిదలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి వివేక్ వెంకటస్వామి తదితరులు

**గుమ్మడిదల, మే 19 ప్రభాతవార్త:** గుమ్మడిదల మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధికి కార్మిక ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్‌వెంకటస్వామి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. మంగళవారం గుమ్మడిదలలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సిహెచ్.కుమార్‌గౌడ్ పారిశ్రామికవాడలో అగ్ని మాపక కేంద్రం ఏర్పాటు, యువత కోసం క్రికెట్ స్టేడియం నిర్మాణం, భూ నిర్వాసితులకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, మండలానికి జూనియర్ కళాశాల ఏర్పాటు వంటి అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే వ్యవసాయ రైతాంగానికి వడ్లు ఆరబోసుకునేందుకు కల్లాలను ఏర్పాటు చేయాలని రైతు సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ అభివృద్ధికి కేటాయించిన రూ.15 కోట్ల నిధులతో చేపట్టిన పలు పనులను మంత్రి ప్రారంభించారు. అనంతరం గుమ్మడిదల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు డప్పు వాయిద్యాలతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. మంత్రి వివేక్‌వెంకటస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మున్సిపాలిటీలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. అన్నారం వయా జంగంపేట నుంచి జిన్నారం వరకు రోడ్డు విస్తరణ పనులకు సంబంధిత శాఖతో చర్చించి త్వరలో మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. రాజకీయాలకతీతంగా అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. టీజీఐఐసీ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నిర్మలజగ్గారెడ్డి మాట్లాడుతూ భూములు కోల్పోయిన రైతులకు ఇంటి స్థలాలు త్వరలో మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెవెన్యూ సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

**అభివృద్ధి పనులకు మంత్రి భూమిపూజ**

**రామచంద్రాపురం, మే 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తెల్లాపూర్ డివిజన్ ఉస్మాన్ నగర్ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో రూ.60 లక్షలతో నిర్మించనున్న అదనపు గదుల నిర్మాణానికి మంగళవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డితో కలిసి భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా ఉస్మాన్ నగర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాయం విద్యార్థులు 10వ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించి అత్యుత్తమ ప్రదర్శన కనబర్చారని విద్యార్థులను, ఉపాధ్యాయులను కొనియాడారు. కార్యక్రమంలో కలెక్టర్ ప్రతీక్ జైన్, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న కుటుంబీకులు(ఇన్‌సెట్‌లో మృతి చెందిన చిన్నారి)

# వైద్యుల నిరక్ష్యంతో పసికందు మృతి

### డాక్టర్ల నిర్లక్ష్యమే కారణమని ఆసుపత్రి ఎదుట కుటుంబీకుల ఆందోళన

**నర్సాపూర్, మే 19, ప్రభాతవార్త :** వైద్యం వికటించి ఓ పసికందు మృతి చెందిన సంఘటన నర్సాపూర్‌లో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు కుటుంబీకుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. నర్సాపూర్ మండలం జక్కపల్లి గ్రామానికి చెందిన మంజుల ఆంజనేయులు కుమారుడు మణివర్ధన్(8)కు సోమవారం మూడు గంటల సమయంలో జ్వరం వచ్చిందని నర్సాపూర్‌లోని అమ్మ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకువచ్చారు. అనంతరం బాలుడికి పరీక్షలు నిర్వహించిన ఆసుపత్రిలో అడ్మిట్ చేసుకొని చికిత్సలు జరిపారు. అయితే మంగళవారం ఉదయం వైద్యులు మణిదీప్ పరిస్థితి విషమంగా ఉందని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లాలని వైద్యులు చెప్పారు. వెంటనే కుటుంబీకులు బాలుడిని అంబులెన్స్‌లో సంగారెడ్డి ఆసుపత్రికి తీసుకువెళ్లారు. సంగారెడ్డి ఆసుపత్రిలో అక్కడి వైద్యులు పరీక్షి ంచగా అప్పటికే బాలుడు చనిపోయినట్లు చెప్పారు. అమ్మ ఆసుపత్రి వైద్యుల నిరక్ష ్యంతోనే బాలుడు మృతి చెందాడని కావాలని పరిస్థితి విషమంగా ఉందని సంగారెడ్డి ఆస్పత్రికి తరలించే విధంగా చేశారని కుటుంబీకులు ఆరోపించారు. మణివర్ధన్ మృతికి కారణమైన వైద్యు లపై కఠిన చర్యలు తీసుకోవాలని కుటుంబీకులు డిమాండ్ చేశారు. అమ్మ ఆసుపత్రిలో ఎటువంటి అల్లర్లు జరగకుండా ఎస్సై రంజిత్‌కుమార్‌రెడ్డి ఆధ్వ ర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు చేశారు.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**బెజ్జంకి, మే 19, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చీలాపూర్ గ్రామానికి చెందిన ఒక రైతు వ్యవసాయ క్షేత్రం వద్ద చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఎఎస్ఐ ఓదయ్య కథనం ప్రకారం... అదే గ్రామానికి చెందిన గొంటి బాలయ్య(50) అప్పుల బాధ, వ్యవసాయంలో నష్టాల కారణంగా మానసిక వేదనకుగురై ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. బాధిత కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ ఓదయ్య వివరించారు.

# రోడ్డు ప్రమాదంలో సెక్యూరిటీ గార్డు దుర్మరణం

**నర్సాపూర్, మే 19, ప్రభాతవార్త :** నర్సాపూర్ పట్టణ పరిధిలోని అర్బన్ పార్క్ వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక సెక్యూరిటీ దుర్మరణం పాలైన సంఘటన మంగళవారం జరిగింది. ఎస్ఐ రంజిత్‌కుమార్‌రెడ్డి కథనం ప్రకారం.. నర్సాపూర్ మండలం రుస్తుంపేట్ గ్రామానికి చెందిన దండు కుమార్‌స్వామి(55) బొంతపల్లిలోని ఓ ప్రైవేట్ కంపెనీలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. మంగళవారం మధ్యాహ్నం రోజు మాదిరిగానే డ్యూటీకి వెళ్లేందుకు ఆయన నర్సాపూర్‌లో ఆటో ఎక్కాడు. ఆటో నర్సాపూర్ అటవీ ప్రాంతంలోని అర్బన్ పార్క్ వద్దకు రాగానే ఆటో డ్రైవర్ వెనుక వస్తున్న వాహనాలను గమనించకుండా అకస్మాత్తుగా ఆటోను ఆపాడు. దీంతో వెనుక నుంచి వస్తున్న బైక్ ఆటోకు తగలడంతో ఆటో రోడ్డుపై బోర్లా పడింది. ఈ ప్రమాదంలో కుమార్ స్వామి తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి తరలించి ప్రథమ చికిత్స చేసిన అనంతరం ఆయన పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్‌లోని మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో దండు కుమార్ స్వామి మృతి చెందారు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు ఎస్ఐ రంజిత్‌కుమార్‌రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



బహిరన్‌దిబ్బలో కొత్త ఇంటిపై రేకులు ఎగిరిపోయిన దృశ్యం

# అల్లాదుర్గంలో ఈదురు గాలులతో భారీ వర్షం

### -విరిగిన చెట్లు, ఎగిరిపోయిన రేకులు

**అల్లాదుర్గం, మే 19, ప్రభాతవార్త:**

ఈదురుగాలులతో కూడిన వర్షానికి మండలంలోని పలు గ్రామాలు అతలాకుతలం అయ్యాయి. పంటలు నేలకొర గగా, ఇంటిపై ఉన్న రేకులు ఎగిరిపోవడంతో పాటు చెట్లు, వైఫ్ టవర్‌లు నేలకూలాయి. ఆయా గ్రామాల్లోని ప్రధాన రోడ్ల పక్కన చెట్ల కొమ్మలు విరిగి పోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. అల్లాదుర్గం లోని సబ్ స్టేషన్‌వద్ద వైఫై టవర్ నేలకొరిగింది. పలు గ్రామాల్లో ధాన్యం తడిసిపోవడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. మామిడి చెట్లకు ఉన్న కాయలన్నీ నేలబారాయి. మండల పరిధిలోని బహిరన్‌దిబ్బ గ్రామంలో నడిపుల్ల హనుమంతు ఇంటిపై కప్పుకున్న రేకులు ఎరిగిపోయాయి. ఇంట్లోని నిత్యావసర సరుకులు తడిసిపోయాయి. భారీగా కురిసిన వర్షానికి నష్టపోయిన తమను ఆదుకోవాలని ఆయా గ్రామాల రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# రాంసాగర్‌లో భద్రాచల రామయ్య తలంబ్రాల పంపిణీ

**రాయపోల్, మే 19 (ప్రభాతవార్త):** భద్రాచల రామయ్య కళ్యాణ ముత్యాల తలంబ్రాలను మంగళవారం రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామంలోని రామాలయంలో శ్రీ రామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు భక్తులచే భజన చేయించి తలంబ్రాల పవిత్రత, వాటి విశిష్టత తెలియజేసి అందజేశారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ రామయ్య కళ్యాణానికి రాంసాగర్ గ్రామం నుండి పెద్దఎత్తున గోటి తలంబ్రాలు ఒలిచి అందించారని తెలిపారు. భద్రాచల తలంబ్రాలు అందుకోవడం ఆనందంగా ఉందని భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ అధ్యక్షుడు ఎమిశెట్టి వెంకటేశం, సర్పంచ్ భాగన్నగారి నరేష్‌గౌడ్, ఉపసర్పంచ్ పోచయ్య, నాయిని ఆదిరెడ్డి, బిక్కుమల్ల నాగేష్, పడగంటి లక్ష్మినారాయణ, భక్తులు పాల్గొన్నారు.



తొగుటలో రోడ్డుపై విరిగిపడిన చెట్టు

# తొగుట మండలంలో గాలివాన బీభత్సం

### విరిగిపడిన చెట్లు.. నిలిచిపోయిన విద్యుత్ సరఫరా

**తొగుట, మే 19, ప్రభాతవార్త :** మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో మంగళవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం పడడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈదురుగాలులతో కూడిన గాలి దూమరం లేవడంతో చెట్లు విరిగిపోవడంతో పాటు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కుప్పలుపై కప్పి ఉంచిన టార్పాలిన్ కవర్లు కొట్టుకపోవడంతో రైతులు నానా ఇబ్బందులు పడ్డారు. ఈదురు గాలులతో చెట్లు విరిగిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. గాలివాన ఎక్కడ బీభత్సం సృష్టిస్తుందోనని రైతులు తీవ్ర ఆందోళన చెందారు. ఒక్కసారిగా వాతావరణం అనుకూలించడంతో రైతులు ఊపిరిపీల్చుకున్నారు.

**పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి...**

**జహీరాబాద్ మే 19 ప్రభాతవార్త :** రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు కోహిర్ మండలంలోని పిచర్యాగడి, మాచిరెడ్డిపల్లి, రాజనెల్లి గ్రామాలలో దెబ్బతిన్న అరటి,మొక్క జొన్న,మామిడి పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై నరోత్తం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అకాల వర్షానికి చేతికి వచ్చిన పంట మొత్తం నేలకొరిగి, రాలిపోయి రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు.పంట నష్టం గురించి మంగళవారం ఆయన జిల్లా అధికారులకు ఫోన్‌లో మాట్లాడి పంట నష్టపోయిన రైతులను గుర్తించి ఆదుకోవాలని కోరారు.



అకాల వర్షాలకు కోహిర్ మండలం పీచరాగడిలో దెబ్బతిన్న అరటి తోట

# చోరీలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్

### బంగారు, వెండి ఆభరణాలు, కారు, సెల్‌ఫోన్లు స్వాధీనం

### వివరాలు తెలిపిన సిద్దిపేట ఎస్‌పి సాధన రష్మీపెరుమాళ్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

కొమురవెల్లి, బెజ్జంకి పోలీసు స్టేషన్ల పరిధిలో రాత్రి సమయాల్లో తాళం వేసిన ఇండ్లను, ఇంటి బయట నిద్రిస్తున్న మహిళలను లక్ష్యంగా పెట్టుకొని చోరీలకు పాల్పడిన ముఠాలోని ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీపీ సాధన రష్మీ పెరుమాళ్ తెలిపారు. మంగళవారం సీపీ కార్యాలయంలో విలేకరులకు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. దొంగల ముఠా నుంచి 9 తులాల బంగారు నగలు, 12 తులాల వెండి నగలు, మారుతి షిఫ్ట్ డిజైర్ కారు, రెండ్ సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం పుల్లగిరి గ్రామానికి చెందిన ముడావత్ కాల్య(37), ముడావత్ పాండు(38), ముడావత్ చందు అలియాస్ చంద్రు (41)లు ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలిపారు. బెజ్జంకి పోలీసుస్టేషన్ పరిధిలోని చీలాపూర్, వెంకట్రావుపల్లె, రేగులపల్లి గ్రామాలలో నిద్రిస్తున్న మహిళల మెడలొంచి బంగారు అభరణాలు దొంగిలించారని తెలిపారు. కొమురవెల్లి స్టేషన్ పరిధిలోని కిష్టంపేటలో రెండు ఇండ్లలో ఇంటి బయట నిద్రిస్తున్న మహిళల మెడలొంచి మరో రెండు తాళం వేసి ఉన్న ఇళ్లలో చోరీచేసి నట్లు తెలిపారు. ఆయా పోలీసు స్టేషన్లలో చోరీకి పాల్పడిన దొంగలను పట్టుకోవడానికి అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్ పర్యవేక్షణలో సీసీఎస్ సీఐలు దేవేందర్, రవీందర్, సిద్దిపేట రూరల్ సీఐ విద్యాసాగర్, చేర్యాల సీఐ రమేష్, కొమురవెల్లి ఎస్ఐ మహేష్, బెజ్జంకి ఎస్ఐ తిరుపతిలతో ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఈ క్రమంలో చేర్యాల మండలం వేచరేణి గ్రామ పరిధిలోగల గుర్జకుంట కమాన్ వద్ద కొమురవెల్లి పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితులను విచారించగా వరుస దొంగతనాలకు పాల్పడినట్లు అంగీకరించా రని వివరించారు. నిందితుల నుంచి 9 తులాల బంగారు నగలు, 12 తులాల వెండి నగలు, మారుతీ షిఫ్ట్ డిజైర్ కారు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. అరెస్టు చేసిన నిందితులపై పాత కేసులు ఉన్నట్లు వివరించారు. వరుస చోరీ కేసులను ఛేదించిన ఎసిపిలు సదానందం, రవీందర్‌రెడ్డి, సీఐలు విద్యాసాగర్, రమేష్, దేవేందర్, రవీందర్,ఎస్ఐలు కరుణాకర్, తిరుపతి, మహేష్, తోట తిరుపతి, శరత్, సిబ్బంది యాదగిరిలను సీపీ అభినందించారు.



వివరాలను వెల్లడిస్తున్న సీపీ రష్మీ పెరుమాళ్

# లక్ష్యం ప్రకారం మిల్లులకు ధాన్యం దిగుమతి జరగాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి



వీరన్నపేటలోని రైస్‌మిల్లును పరిశీలిస్తున్న కలెక్టర్ హైమావతి

**చేర్యాల, మే 19, ప్రభాతవార్త :** ప్రతి మిల్లుకు నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ధాన్యం దిగుమతి జరగాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. మంగళవారం మండలంలోని వీరన్నపేటలోని శివ సాయి బాలాజీ రైస్‌మిల్‌లో దిగుమతి ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం దిగుమతిలో జాప్యం జరగ కుండా ఎక్కువ మంది హమాలీలను అందుబాటు లో ఉంచి షిఫ్టలవారీగా పనిచేయించాలని అధికారు లకు సూచించారు. మిల్లులో ఎక్కువ మంది హమాలీ లను అందుబాటులో ఉంచుకుని ధాన్యం దిగు మతికి వేగవంతం చేయాలని మిల్లర్ యజమాను లకు తెలిపారు. ధాన్యం దిగుమతి కాగానే మిల్లర్ అక్నాలెజ్మెంట్, ట్రక్‌షీట్ జెనరేట్, ఓపిఎంఎస్ అప్లోడ్ పెండింగ్ ఉంచకుండా వెంటనే పూర్తి చెయ్యాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ దిలీప్ కుమార్,ఏపీఎం తదితరులు ఉన్నారు. అనంతరం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించి వచ్చే ఖరీఫ్ సీజన్‌లో సన్న ధాన్యం పండించేందుకు ప్రతి రైతు ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. మక్కలు, ధాన్యం లిఫ్ట్ చెయ్యడం లో జాప్యం జరుగుతుందని గమనించి ఏంసిలోని షెడ్ ఉన్న ప్రాంతంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని దిగుమతి చేయాలని సిబ్బందికి ఆదేశించారు.షెడ్ లోపల ఉన్న వరి,మక్కలను వెంటనే కాంటా చేసి కొనుగోలు చేసి శుభ్రం చేయాలని, ఏఎంసి, చుట్టు పక్కల ప్రాంతాల నుండి కొనుగోలు ధాన్యాన్ని లారీల, ట్రాక్టర్లలో తరలించిన ధాన్యాన్ని ఇక్కడ దిగుమతి చేసి సివిల్ సప్లై అధికారుల సమక్షంలో భద్రపరచనున్నట్లు తెలిపారు. ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులు ఎవరు అధైర్య పడవద్దని,వచ్చే ఖరీఫ్‌లో మాత్రం సన్న వడ్లను పండించాలని తెలిపారు. మూడు సీజన్‌లుగా దొడ్డురకం వడ్లు పండించడం వల్ల గోదాం, మిల్లుల్లో స్టోరేజీకి ఇబ్బందిగా ఉందని అందుకే రైతులు సన్న వడ్లు పండిస్తే రేషన్ దుకాణాలకు ధాన్యాన్ని పంపించనున్నట్లు రైతులకు తెలిపారు.

## ప్రకృతి ప్రసాదించిన తరగని సంపద కళలు

**: హరియాణా రాష్ట్ర పూర్వ గవర్నరు బండారు దత్తాత్రేయ**



గాయకుడు మనోను విశిష్ట పురస్కారంతో సత్కరిస్తున్న దత్తాత్రేయ, దైవజ్ఞశర్మ, ప్రవీణ్‌కుమార్, పారిజాత తదితర అతిథులు

**రవీంద్రభారతి, మే 19 ప్రభాతవార్త :**
కళలు ప్రకృతి ప్రసాదించిన గొప్ప తరగని సందని, కళలకు, కళాకారులకు ఎల్లలు సరిహద్దులు లేవని, కళాప్రపంచమంతా ఒక్కటేనని హరియాణా, హిమాచల్‌ప్రదేశ్ పూర్వ గవర్నరు బండారు దత్తాత్రేయ అన్నారు. వేల మాటలకు ఒక్క పాట సమానమని, సమాజానికి దిశదశ నిర్దేశించి ఉత్తేజ చైతన్యపరిచే సాధనమైన పాట మనసుకు గాయమైనప్పుడు, సంతోషం కలిగినప్పుడు, నిర్లిప్త మనస్సు ను తట్టిలేపేదీ పాటని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో ప్రాజ్ఞిక ఫౌండేషన్, ప్రాజ్ఞిక ఆర్ట్స్ అకాడమీ, సీల్‌వెల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో సంస్థ పదవ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన బండారు దత్తాత్రేయ విశిష్ట అతిథులు దైవజ్ఞశర్మ, డా. శ్రీనివాసరావు సంస్థ అధ్యక్షుడు, గాయకుడు ప్రవీణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి పారిజాత తదితరులతో కలిసి ప్రముఖ గాయకుడు మనో, నటీమణులు కవిత, శివపార్వతిలను ఘనంగా సత్కరించి విశిష్ట పురస్కారాలు; వివిధరంగాల్లో విశేష సేవలందించిన పలువురు ప్రముఖులకు ఎక్సలెన్సీ అవార్డులు, గాయకులు అఖిల, సుజాత, బి.శ్రీనివాస్, మనోరమలకు సింగర్స్ జ్యూరీ అవార్డులు ప్రదానంచేసి శుభాభినందనలు తెలిపారు. సభకుముందు ప్రవీణ్ నేతృత్వంలో జరిగిన సినీసంగీత విభావరి, పలు నృత్యప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో అలరించాయి.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎందుకు రాజీనామా చేయాలి



సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు కాంత ఆర్పన్ కుమార్ తదితరులు

**కార్వాన్,మే19(ప్రభాతవార్త)**
బండి భగీరథ్ పై పోక్సో కేసు నమోదైతే తండ్రి బండి సంజయ్ కుమార్ కేంద్రమంత్రిగా ఎందుకు రాజీనామా చేయాలని బిజెపి సీనియర్ నాయకులు కాంత ఆర్పన్ కుమార్ ప్రశ్నించారు. లంగర్ హౌస్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బి.ఆర్.ఎస్ హయాంలో మహిళలపై దాడులు జరగ లేదా అని ప్రశ్నించారు. లిక్కర్ కేసులో కల్వకుంట్ల కవిత పై కేసు నమోదు జైలుకు వెళ్లినప్పుడు బి.ఆర్.ఎస్ నేతలు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. పబ్ లో ఎంఐఎం నేత కొడుకు అత్యాచారం చేయలేదా ?అని ప్రశ్నించారు. పై రెండు కేసుల్లోను అప్పట్లో ఉన్న బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఏమిచేసిందో చెప్పాలన్నారు. కొమురంభీం జిల్లాలో సామూహిక అత్యాచారం జరిగితే అప్పటి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుందో చెప్పాలని డిమాండ్‌చేశారు. గతంలో లంబాడా అమ్మాయి కస్టడీ డెత్ పై చర్యలు ఏమైనాయని అడిగారు. గతంలో జరిగిన అత్యాచారాలకు బాధ్యత వహించి కేసీఆర్ రాజీనామా చేశారా అని కాంత ఆర్పన్ కుమార్ ప్రశ్నించారు. బి.ఆర్.ఎస్ హయాంలో జరిగిన అనేక సంఘటనలపై అప్పటి ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని ఆయన ఎద్దేవా చేశారు. బండి భగీరథ పై ప్రభుత్వం చట్టపరమైన కేసులు పెట్టి చర్యలు తీసుకుంటున్న బి.ఆర్.ఎస్ పార్టీ ద్వంద వైఖరి అవలంబిస్తుందన్నారు. రాజకీయంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను నేరుగా ఎదుర్కునే దమ్ములేకనే బి.ఆర్.ఎస్ నీతిమాలిన ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ సమావేశంలో యశ్వంత్ కుమార్, జై రాజ్, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగర్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా సాయికీర్త్

**చిక్కడపల్లి మే 19 ( ప్రభాతవార్త) :** ముషీరాబాద్ నియోజకవర్గ గాంధీనగర్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా బింగి సాయికీర్త్ (బబ్లి) ని నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కె. దీపక్ జాన్‌తో సంప్రదింపుల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మంగళవారం గాంధీనగర్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమితులైన బింది సాయికీర్త్ (బబ్లి) మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు, సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కె. దీపక్ జాన్, మాజీ ఎంపీ అంజాన్ కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, యువజన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి అరవింద్ కుమార్ యాదవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, గాంధీనగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. పార్టీ కార్యకర్తలందరిని సమన్వయం చేసుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు. యువతకు, మహిళలకు పార్టీ కార్యక్రమాల్లో ప్రాధాన్యత కల్పిస్తూ, ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగేలా ముందుకు సాగుతానని తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి అహర్నిశలు శ్రమిస్తానని సాయికీర్త్ స్పష్టం చేశారు.

## ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సామ్రాజ్యలక్ష్మి..

**నిజాంపేట్, మే 19, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రాన్ని నిజాంపేట్‌కు చెందిన నల్లమల్లి సామ్రాజ్యలక్ష్మి (రాధ) అందుకున్నారు. మంగళవారం ఖైరతాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ఆమెకు నియామక పత్రం అందజేయబడింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు సామ్రాజ్యలక్ష్మిని అభినందిస్తూ, మహిళా విభాగ బలోపేతానికి ఆమె సేవలు ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు రాయపూడి భవాని, మేడ్చల్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి వినయ్ కుమార్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## జలమండలి కార్మికుల సంక్షేమం ఐఎన్‌టీయూసీ వల్లే సాధ్యం : మొగుళ్ళ రాజి రెడ్డి



సమావేశంలో పాల్గొన్న తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు మొగుళ్ళ రాజి రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు చల్ల నరసింహ రెడ్డి ఐఎన్‌టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఆర్.డి. చంద్రశేఖర్.

**చిక్కడపల్లి మే 19, ప్రభాతవార్త :** త్వరలో జరగబోయే జలమండలి గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికల్లో అనేక దశాబ్దాలుగా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత జలమండలి కార్మికుల అనేక సమస్యలను పరిష్కరించిన ఐఎన్‌టీయూసీ అనుబంధ తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని ఐఎన్‌టీయూసీ తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షులు, తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు మొగుళ్ళ రాజి రెడ్డి కోరారు. మంగళవారం బాగ్ లింగంపల్లి వీఎస్టి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ సర్వసభ్య సమావేశంలో మొగుళ్ళ రాజి రెడ్డి తోపాటు కాంగ్రెస్ ఎమ్మెల్యే కాలే యాదయ్య, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు చల్ల నరసింహ రెడ్డి ఐఎన్‌టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఆర్.డి. చంద్రశేఖర్, యరగోని నాగన్న గౌడ్, అదిల్ షరీఫ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర రాజ్ ప్రముఖ ట్రేడ్ యూనియన్ నేతలు కె. రాజి రెడ్డి తదితరులు ప్రసంగించారు. మొగుళ్ళ రాజి రెడ్డి మాట్లాడుతూ ఏఒక్క సమస్య పరిష్కరించకుండా గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం జలమండలి కార్మికుల పట్ల కర్కశత్వంగా వ్యవరించిన విషయం మనందరికీ తెలుసునని, బి.ఆర్.ఎస్ అనుబంధ బి.ఆర్.టి.యు నేత హెచ్.ఎం.డబ్ల్యూ. డబ్ల్యూ కంగారు యూనియన్ అధ్యక్షులు జి. రాంబాబు యాదవ్ గుర్తింపు సంఘం అధ్యక్షులుగా ఉన్నప్పుడు కార్మికుల ప్రయోజనాలను ఏమాత్రం పట్టించుకోకుండా అన్యాయం చేసారని ఆగ్రహం వ్యక్తం చేసారు. గుర్తింపు సంఘం నాయకునిగా జలమండలి లోని వివిధ పనుల కాంట్రాక్టు లను తానే సొంతం చేసుకొని, ఆర్థికంగా కోట్లకు పడగలెత్తాడని విమర్శించారు. కార్మికుల సంక్షేమం వారి హక్కుల పరిరక్షణ కోసం వెన్నంటి నిలిచే ఐఎన్‌టీయూసీ అనుబంధ తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ త్రిశూలం గుర్తు కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ కార్మికుల శ్రేయస్సు కోరే కాంగ్రెస్ అనుబంధ ఐఎన్‌టియూసీ తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్‌ను గెలిపించుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో చల్ల నరసింహ రెడ్డి, యూనియన్ నేతలు మహేష్, అక్తర్ అలీ, విశ్వనాథ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆటోలో మర్చిపోయిన నగదును అప్పగించిన రాంగోపాల్‌పేట పోలీసులు



ఆటోలో మర్చిపోయిన బ్యాగ్‌ను అప్పగించిన ఆటో డ్రైవర్ ను శాలువాతో సత్కరించిన రాంగోపాల్‌పేట పోలీసులు.

**బేగంపేట మే 19,ప్రభాతవార్త**
ఆపరేషన్ కోసం దాచుకున్న నగదును ఆటోలో ప్రయాణిస్తున్న సమయంలో మర్చిపోయాడు.ఈ విషయాన్ని అతను వెంటనే రాంగోపాల్‌పేట పోలీసుల దృష్టికి తీసికెళ్లాడు.ఆటోను గుర్తించి బాధితుడికి బ్యాగు రాంగోపాల్‌పేట పోలీసులు అప్పగించారు.పోలీసుల వివరాలిలా ఉన్నాయి.సాయికుమార్ అనే వ్యక్తి తన తండ్రి ఆపరేషన్ కోసం సోమవారం మధ్యాహ్నం ఆటోలో బయలు దేరి మినిస్టర్ రోడ్డు లోని కిమ్స్ ఆస్పత్రికి వచ్చాడు.అయితే ఆస్పత్రికి చేరుకున్న కంగారులో చికిత్స కోసం తీసుకు వచ్చిన రూ 1,20,000లు నగదు ఉన్న బ్యాగ్‌ను ఆటో లో మర్చిపోయాడు.ఎంత వెతికినా నగదు బ్యాగ్ కనిపించకపోవడంతో రాంగోపాల్‌పేట పోలీసుస్టేషన్ లో ఫిర్యాదు చేసాడు.బాధితుడి పరిస్థితిని చూసిన ఎస్‌హెచ్‌ఓ బి.సురేష్‌కుమార్ స్పందించి క్రైమ్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ జి.సురేష్, కానిస్టేబుల్స్ ఎస్.ప్రమోద్ కుమార్,బి.నరసింహులతో కూడిన ప్రత్యేక బృందాన్ని రంగంలోకి దించారు.బృందం ఆసుపత్రి పరిసరాల్లోని సీసీ టీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఆటో నెంబర్ ను గుర్తించారు.పోలీసులు సంప్రదించిన వెంటనే స్పందించిన ఆటో డ్రైవర్ నగదు బ్యాగ్ ను తీసుకుని పోలీస్‌స్టేషన్ కు చేరుకున్నాడు.అధికారుల సమక్షంలో బ్యాగ్‌లోని నగదు రూ 1,20,000లు మొత్తం బాధితుడికి అప్పగించాడు.తనకు అత్యంత కష్ట సమయంలో మెరుపు వేగంతో స్పందించి తన తండ్రి వైద్యానికి అవసరమైన నగదును అప్పగించిన రాంగోపాల్‌పేట పోలీసులకు బాధితుడు సాయికుమార్ కన్నీటితో కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ ప్రదర్శించిన నిజాయితీని ఎస్‌హెచ్‌ఓ సురేష్ కుమార్ అభినందించి శాలువాతో సత్కరించారు.కేసును వేగంగా ఛేదించి,మానవత్వాన్ని చాటుకున్న క్రైం బృందాన్ని సీఐ సురేష్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## మహిళ పట్ల అమానవీయంగా ప్రవర్తించిన పోకిరి

- పోకిరీలను కఠినంగా శిక్షించాలంటున్న స్థానికులు
- మహా నగరంలో మహిళల భద్రత డొల్ల

**నార్సింగి, మే 19 ప్రభాతవార్త :** బిడ్డను ఎత్తుకొని నడుచుకుంటూ వెళ్తున్న మహిళ పట్ల ఓ పోకిరీ అమానవీయంగా ప్రవర్తించాడు. ఈ ఘటనతో ఆ మాతృమూర్తి ఖంగుతింది. సీసీ కెమెరాలో రికార్డు అయిన ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ వీడియో చూసిన నెటిజెన్లు పోకిరీల చేష్టలు పెరిగిపోయాయని, ఇలాంటి దుష్టుల పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేస్తున్నారు. పరాయి స్త్రీని తల్లి, చెల్లితో సమానంగా చూసే మన భారతీయ సంస్కృతిలో ఇలాంటి కీచకులుండడం దారుణమని వాపోతున్నారు. ఇటీవల స్వయంగా ఓ డీసీపీ స్థాయి అధికారిణి సాధారణ దుస్తుల్లో బస్టాపు వద్ద నిల్చుంటే పోకిరీలు మానసిక వేదనకు గురి చేశారు. రోడ్డు పక్కన వాకింగ్ చేసుకుంటూ వెళ్తుంటే వెనుక వైపు నుంచి వేగంగా మహిళల సమీపానికి వచ్చి అసభ్యంగా తాకి వెళ్తున్నారని పలువు మహిళలు తెలిపారు. వీపుపై, నడుము కింద భాగంలో కొట్టి పారిపోతున్నారని, ఈ విషయంను ఎవరికైనా చెబితే మా పరువే పోతుందన్న భయంతో చాలా మంది మహిళలు ఎవరికీ చెప్పుకోలేకపోవడంతో పోకిరీలు మరింత రెచ్చిపోతున్నారన్న వాదనలున్నాయి. తాజాగా మణికొండ అల్కాపురి డివిజన్‌లో తన బిడ్డను ఎత్తుకొని నడుచుకుంటూ వెళ్తున్న మహిళ పట్ల మరో పోకిరీ అమానవీయంగా ప్రవర్తించి, మానవత్వానికి మాయని మచ్చ తీసుకువచ్చాడు. మహానగరంలో మహిళల పట్ల అమానవీయమైన సంఘటనలు తరచూ జరుగుతూనే ఉన్నాయి. మహిళల భద్రతకు పెద్దపీట వేస్తున్నామని, ప్రత్యేకంగా షీటీమలు ఏర్పాటు చేశామని పోలీసు అధికారులు పదే పదే ప్రచారం చేస్తున్నారు. రైతుబజార్లు, ప్రధాన కూడళ్లు, బస్టాపులు, కళాశాలల వద్ద మహిళా పోలీసులు మఫ్టీల్లో విధులు నిర్వహించి, పోకిరీల ఆట కట్టిస్తున్న సంఘటనలు కూడా ఉన్నాయి. అయినా పోకిరీల వికృత చేష్టలను పూర్తి స్థాయిలో అడ్డుకోలేకపోతున్నారనేందుకు మణికొండ సంఘటన నిలువెత్తు నిదర్శనం. తల్లిదండ్రులు తమ కుమారులకు సభ్య సమాజంలో ఎలా ప్రవర్తించాలో నేర్పించాలని వయోజనులు అభిప్రాయపడుతున్నారు. బడులలో సంస్కారంను పెంచే పాఠ్యాంశాలు కొరవడుతుండడం, మానవతా విలువలు సులభంగా ఒంటబట్టే రామాయణ, భాగవత, భారత, భగవద్గీతలను బోధిస్తే సమాజమంతా సంస్కరించబడుతుందని విద్యావంతులు సూచనలు చేస్తున్నారు. విలువలతో కూడిన భావి పౌరులు తయారు అయ్యేలా, వ్యక్తిత్వ వికాసంను పెంచేలా నేటి చదువులలో పాఠ్యాంశాలను పొందుపర్చాల్సి న అవసరం ఎంతైనా ఉందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. తల్లిదండ్రులు మా అబ్బాయి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, డాక్టర్, కలెక్టర్ అయ్యి పెద్ద మొత్తంలో డబ్బులు సంపాదించాలని ఆశిస్తున్నారని, మా బిడ్డ శీలవంతుడు, దేశభక్తుడు, సమాజాభివృద్ధికి పాటు పడే పౌరుడిగా ఎదుగాలన్న ఆలోచనలు తగ్గిపోయాయి. యద్భావం తత్‌భవతి అన్న చందంగా నేటి సమాజంలో పౌరులు తయారవుతున్నారు.

భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండాలంటే... మణికొండలో మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన పోకిరీని వెంటనే పోలీసులు పట్టుకొని, చట్ట పరిధిలో కఠినమైన శిక్ష పడేలా చర్యలు తీసుకోల్సి న అవసరం ఎంతైనా ఉంది.

## బాలుడిపై లైంగిక దాడి..ఏడేళ్ల తర్వాత ఆటో డ్రైవర్‌కు జైలు ,జరిమానా

**బేగంపేట మే 19,ప్రభాతవార్త :** 11ఏళ్ల బాలుడిపై లైంగిక దాడికి పాల్పడిన ఆటో డ్రైవర్ అబ్దుల్ రెహమాన్‌కు హైదరాబాద్ ఫోక్సో ప్రత్యేక కోర్టు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది.రూ 6వేల జరిమానాతో పాటు బాలుడికి రూ 75వేల నష్ట పరిహారాన్ని చెల్లించాలంటూ కోర్టు ఆదేశించింది.ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను మహంకాళీ ఏసీపీ చల్లా శ్రీధర్ తెలియజేసారు. ఆయన కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.జలవిహార్ నుంచి రాణిగంజ్ వెళ్లేందుకు 2019 అక్టోబర్ 29న 11ఏళ్ల బాలుడు ఆటో ఎక్కాడు.ఆటో డ్రైవర్ ఆటోను దారి మళ్లించి బతుకమ్మకుంట సమీపంలోని రైల్వేట్రాక్ పక్కన ఉన్న పొదల్లోకి బాలుడుని బలవంతంగా తీసికెళ్లాడు. అక్కడ బాలుడిపై ప్రకృతి విరుద్ధంగా లైంగిక దాడికి పాల్పడ్డాడు.బాలుడు ప్రతిఘటించడంతో నిందితుడు బాలుడి తలను గోడకు బలంగా కొట్టాడు.దీంతో బాలుడు తలకు తీవ్ర రక్తస్రావం అయింది.బాలుడి కేకలు విన్న స్థానికులు,బాటసారులు తక్షణమే స్పందించి బాలుడిని రక్షించి నిందితుడైన ఆటో డ్రైవర్ ను పట్టుకుని పోలీసులకు అప్పగించారు.బాధితుడి తల్లి ఫిర్యాదు మేరకు రాంగోపాల్‌పేట పోలీసుస్టేషన్ లో కేసు నమోదైంది. ఫోక్సో యాక్ట్‌కింద పోలీసులు కేసు నమోదు చేసారు.ఈ కేసులో నిందితుడైన ఎన్‌బిటీనగర్ పాటిగడ్డకు చెందిన ఆటో డ్రైవర్ అబ్దుల్ రెహమాన్(23)పై నేరం రుజువు కావడంతో హైదరాబాద్ హాకా భవన్‌లోని ఫోక్సో చట్టం ప్రత్యేక సెషన్స్ జడ్జి జి.ఉదయ్ భాస్కర్ నిందితుడు అబ్దుల్ రెహమాన్ కు 20సంవత్సరాల కఠిన కారాగార శిక్ష,రూ 6000లు జరిమానా,బాధిత బాలునికి రూ 75,000లు నష్టపరిహారం చెల్లించాలంటూ శిక్ష ఖరారు చేసారు.

ఈ కేసులో నిందితునికి కఠిన శిక్ష పడేలా చేసిన దర్యాప్తు అధికారులు,పబ్లిక్ ప్రాసిక్యూటర్లును సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షితా కృష్ణమూర్తి అభినందించారు

## జలమండలిలో మోగిన ఎన్నికల నగారా

**చాంద్రాయణగుట్ట, మే 19, ప్రభాతవార్త :** రానున్న జలమండలి ఎన్నికలలో ఉద్యోగులు కలిసి కట్టుగా పనిచేసి తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని మలక్‌పేట్ శాసనసభ్యులు అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల సూచించారు. సోమవారం రాత్రి మొఘల్‌పురా సెక్షన్లో జరిగిన ఉద్యోగుల సమావేశానికి తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు మొగుళ్ల రాజిరెడ్డి హాజరైయ్యారు. ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. ముస్లీం ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (మేవా) బలపర్చిన అభ్యర్థిని ఉద్యోగులు గెలిపించుకోవాలని కోరారు. అనంతరం అందరూ ఎమ్మెల్యే బలాలను కలిసి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ మేవా బలపర్చిన ఎంప్లాయిస్ యూనియన్ అభ్యర్థిని గెలపించాలని, అపరిష్కృత సమస్యలు, న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ఓటు వేయాలన్నారు. ఈ సమావేశంలో మేవా ప్రధాన కార్యదర్శి సయ్యద్ అక్తర్ అలీ, ఉద్యోగులు మజహారుద్దీన్, ముహమ్మద్ అన్వర్, షేక్ ఇబ్రహీం, ఎం.ఎ.రషీద్, రవిందర్, ముహమ్మద్ సలీమ్ తదితరులు పాల్గొన్నారు. కాగా జలమండలి గుర్తింపు యూనియన్ కోసం జూన్ ఆరున జరిగే ఎన్నికలకు వేడి రాజుకుంది. ఒకడుగు ముందుకు వేసి ఎంప్లాయిస్ యూనియన్ ప్రచారం ప్రారంభించింది. ఆ యూనియన్ నేతలు వాటర్‌వర్క్స్ ఉద్యోగులను కలిసి మద్దుతు తెలుపాలని కోరుతున్నారు. ఇక మండుతున్న ఎండలకు తోడు ఎన్నికల వేడి జత్తెయ్యింది.

## అసంఘటిత కార్మికుల సంక్షేమమే లక్ష్యం : డాక్టర్ రంగారావు

**జీడిమెట్ల, మే 19, ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న రంగారావు

గత 30 సంవత్సరాలుగా అసంఘటిత, సంఘటిత కార్మికుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్నట్లు డాక్టర్ కే రంగారావు తెలిపారు. భారతీయ మజ్దూర్ సంఘ్‌లో వైస్ ప్రెసిడెంట్‌గా, కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్‌గా సేవలందిస్తున్న ఆయన, తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్ట్ అండ్ మైగ్రేట్ వర్కర్స్ యూనియన్‌కు హెచ్/128/టీజీ నంబర్‌తో రిజిస్ట్రేషన్ విజయవంతంగా పూర్తైనట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు నష్ట పరిహారం అందించడం, వివిధ పరిశ్రమల్లో యూనియన్ల స్థాపన, కార్మిక సంక్షేమం కోసం లేబర్ కమిషనర్, యాజమాన్యాలతో పోరాటాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.2022లో యూనియన్ రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకుని, అప్పటి నుంచి కార్మికుల సమస్యలపై పోరాటాలు కొనసాగించామని తెలిపారు. 2026 జనవరి, ఫిబ్రవరి నెలల్లో తెలంగాణ లేబర్ కమిషనర్ ఆదేశాల మేరకు లేబర్ అధికారి భరత్‌నాథ్‌ను విచారణ కోసం నియమించారని చెప్పారు. వరంగల్, సంగారెడ్డి, మల్కాజ్గిరి మేడ్చల్, ఆదిలాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో లేబర్ అధికారులు విచారణ నిర్వహించి కమిషనర్‌కు నివేదిక సమర్పించిన అనంతరం యూనియన్‌కు గుర్తింపు లభించిందన్నారు.ప్రస్తుతం యూనియన్‌లో సుమారు 90 వేల మంది అసంఘటిత కార్మికులు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. సోమవారం అడిషనల్ కమిషనర్ ఆఫ్ లేబర్ చంద్రశేఖర్, జిల్లా డీసీఐ నీలమ్మ చేతుల మీదుగా రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ అందుకోవడం ఆనందంగా ఉందన్నారు.

## నగల వ్యాపారిని బెదిరించి దోపిడికి పాల్పడిన ముఠా

**జూబ్లీహిల్స్, మే 19, ప్రభాతవార్తః**
ఒక బంగారు ఆభరణాల వ్యాపారిని బెదిరించి నగదు, బంగారం దోచుకెళ్లిన సంఘటన పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. ఈ ఘటనలో బంగారు వ్యాపారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను బెదిరించడంతో వ్యాపారి భార్య ఆసుపత్రిపాలైంది. ఆభరణాలు కొనుగోలు పేరుతో వచ్చిన యువకుల ముఠా వ్యాపారిపై దాడి చేసి, అతడిని బెదిరించి లక్షల రూపాయలు వసూలు చేసినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు.పంజాగుట్ట పోలీసుల కథనం ప్రకారం.. చిలకలగూడకు చెందిన అరవిటి రమేష్ (43) హెమోరా గోల్డ్ ఓపీసీ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో బంగారు ఆభరణాల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. గత నెల 30న వికాస్ అనే వ్యక్తి ఫోన్ చేసి బంగారు నెక్లెస్ ఆర్డర్ ఇచ్చాడు. మే 15న వికాస్ షాప్‌కు వచ్చి సుమారు 17 గ్రాముల బరువున్న నెక్లెస్‌ను పరిశీలించి యూపీఐ ద్వారా రూ.2.80 లక్షలు చెల్లించి తీసుకెళ్లాడు. మరుసటి రోజు సాయంత్రం వికాస్ మరో ఐదుగురు యువకులతో కలిసి షాప్‌కు వచ్చి నెక్లెస్‌లో ఉన్న రాళ్లు నకిలీవని, డబ్బులు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో వ్యాపారిని అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా దాడి చేశారు. బెదిరింపులకు గురిచేసి రాత్రి 7 గంటల నుంచి 7:30 గంటల మధ్య వివిధ యూపీఐ ఖాతాలకు సుమారు రూ.4 లక్షలు బదిలీ చేయించుకున్నారు. నెక్లెస్‌ను తమతోపాటు తీసుకోవడంతోపాటు బాధితుడిని అతని స్వంత కారులో ఇంటికి తీసుకెళ్లారు. వ్యాపారి ఇంట్లోకి బలవంతంగా ప్రవేశించి భార్య శివ ప్రణీత, కుమారుడిని బెదిరిస్తూ నగదు లేదా బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. భయంతో వ్యాపారి భార్య రెండు బంగారు గొలుసులు, ఒక జత చెవిపోగులు వారికి ఇచ్చేసింది. అంతటితో ఆగకుండా బాధితుడిని చిలకలగూడలోని బ్యాంక్ ఆఫ్ బరోడా ఏటీఎంకు తీసుకెళ్లి అతని ఖాతా నుంచి మరో రూ.1.10 లక్షలు డ్రా చేయించి తీసుకున్నారు. రాత్రి 10 గంటల సమయంలో బాధితుడి కారులో వదిలేసి వెళ్లిపోయిన నిందితులు, తర్వాత ఫోన్ చేసి రూ.50 లక్షలు ఇవ్వాలని లేదంటే తీవ్ర పరిణామాలుంటాయని బెదిరించారు. ఈ ఘటనతో బాధితుడి భార్య అస్వస్థతకు గురికావడంతో ఆసుపత్రికి తరలించారు. బాధితుడు పంజాగుట్ట పోలీసులను ఆశ్రయించగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అగంతకుల వివరాలను సేకరిస్తున్నారు. యూపిఐ నంబర్లను, సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.

## స్నేహితుడిని నమ్మించి.. బ్యాగుతో ఉడాయించి!

**- పంజాగుట్టలో రూ. 15లక్షల చోరీలో నలుగురు అరెస్ట్**

**జూబ్లీహిల్స్, మే 19, ప్రభాతవార్తః**



అరెస్ట్ అయిన నిందితులు

స్నేహితుడిని నమ్మించి పట్టపగలే పంజాగుట్టలో రూ.15 లక్షల నగదు బ్యాగు చోరీ కేసును పంజాగుట్ట పోలీసులు ఛేదించారు. ఈ సంఘటనలో పంజాగుట్ట పోలీసులు నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. పంజాగుట్ట డిఐ బి. శ్రీనివాస్ కథనం ప్రకారం.. అబిడ్స్‌లోని పార్సి టెంపుల్ సమీపంలో నివసించే అష్ఫిన్ జడిది ఒక ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్నాడు. ఈ నెల 8న రూ. 15లక్షల నగదును వేర్వేరు బ్యాంకుల్లో జమ చేసేందుకు బయలుదేరగా పంజాగుట్టలో పట్టపగలే అగంతకులు నగదు బ్యాగును కాజేశారు. ఈ సంఘటనపై పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు విచారణ చేపట్టారు. ఇందులో భాగంగా సంఘటన జరిగిన రోజు ఉదయం ఆష్ఫిన్ జడిదితో కలిసి గతంలో పనిచేసిన అవినాశ్ ఆ రోజు ఉదయం ఇంటికి వెళ్లి కాసేపు మాట్లాడాడు. ఆష్ఫిన్ తాను బ్యాంకుకు వెళ్లాలంటూ నగదుతో బ్యాగుతో బయలుదేరాడు. తనను అబిడ్స్ ప్రాంతంలో వదిలిపెట్టాలని అవినాశ్ స్నేహితుడిని కోరడంతో తన వాహనంపై అవినాశ్‌ను అబిడ్స్‌లో వదిలిపెట్టాడు. అప్పటికే అవినాశ్ తన ముగ్గురు స్నేహితులతను అబిడ్స్ వద్ద వాహనంతో సిద్ధంగా ఉంచి అష్ఫిదిని అనుసరించమని సూచించాడు. పంజాగుట్టలో గణేష్ స్టాంప్ అండ్ కో వద్ద ఆగిన ఆష్ఫిది బ్యాగును కుర్చీలో పెట్టి మాట్లాడుతున్న క్రమంలో ముగ్గురు అగంతకులు నెమ్మదిగా బ్యాగును తస్కరించి అక్కడి నుంచి ఉడాయించాడు. బ్యాగు చోరీపై బాధితుడు ఫిర్యాదు చేయడంతో పోలీసులు పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించగా అసలు కుట్ర వెలుగులోకి వచ్చింది. బాధితుడి స్నేహితుడైన దోమలగూడ ప్రాంతానికి చెందిన అవినాష్(38) ఆధ్వర్యంలోనే ఈ చోరీ జరిగినట్లు పోలీసులు గుర్తించారు. తదుపరి విచారణలో అవినాష్ బెట్టింగ్‌ల కారణంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు బయటపడింది. డబ్బులు కాజేయాలనే ఉద్దేశంతో స్నేహితుడినే లక్ష్యంగా చేసుకొని ఈ మొత్తం స్కెచ్ వేసినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. అవినాశ్‌తోపాటు అతని స్నేహితులైన ఫలక్‌నుమా ప్రాంతానికి చెందిన హషీం, ఫిర్దోస్, ఫిరోజ్‌లను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి దొంగిలించిన నగదును, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కస్టడీకి కోరనున్నట్లు డిఐ వివరించారు.

## అర్హులైన వారికి సంక్షేమ పథకాలు



పెన్షన్లు పొందుతున్న వారి వివరాలను సేకరించిన రెవెన్యూ అధికారులు

**అఫ్జల్‌గంజ్,మే 19ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమ పథకాలను పొందేందుకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని బహదూర్‌పురా మండల వి.ఆర్.ఓ సలీం అన్నారు.మంగళవారం రెవెన్యూ అధికారులు స్వామివివేకనందనగర్ బస్తీలో పెన్షన్లు పొందుతున్న వారి వివరాలను సేకరించారు. వృద్ధులు, వికలాంగులు,ఒంటరి మహిళలు జీవించి ఉన్నారా లేక మృతి చెందరా అనే విషయాన్ని నిర్ధారించుకునే క్రమంలో ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ల వివరాలను సేకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బస్తీ కమిటి మాజీ ప్రధాన కార్యదర్శి పెంజర్ల శ్యామ్ కుమార్ మాట్లాడుతూ పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న కొత్త వారికి ప్రభుత్వం స్పందించి పెన్షన్లు డిమాండ్ చేశారు.

## డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని వినతి



జలమండలి అధికారికి వినతి పత్రం అందజేస్తున్న నేతలు

**సికింద్రాబాద్, మే 19 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ నియోజకవర్గం లోని చిలకలగూడ, మెట్టుగూడ డివిజన్‌లలోని చింతబావి అమర్ టాకీస్ ప్రాంతంలోని బస్తీలలో, చిలకళగూడలోని మజీద్ గల్లీ ప్రాంతానికి చెందిన బస్తీలలో డ్రైనేజీ పైప్‌లైన్‌లు నిండి పొంగి పొర్లుతున్నాయని, తీవ్ర దుర్గంధంత బస్తీ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని కాంగ్రెస్ పార్టీ డీసీసీ మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం వాటర్ వర్క్స్ జీఎం వినోద్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పద్రాన పైప్‌లైన్‌లు పాడైపోవడం వల్ల తరచుగా సమస్యలు వస్తున్నాయని ఆయన తెలిపారు. స్పందించిన జీఎం వినోద్ త్వరలోనే పైప్‌లైన్ పనులు పూర్తి చేసి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారని జలంధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చంద్రమోహన్ యాదవ్, జ్ఞానేశ్వర్, హన్మంత్ రావు, పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్.బిఎల్‌ఏ శిక్షణ సమావేశం




డిసిసి సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి మల్లు రవి

**చార్మినార్,మే 19 ప్రభాతవార్త :** హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో మంగళవారం గాంధీ భవన్‌లో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ మరియు బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణ సన్నాహాలపై సమీక్షించేందుకు సమావేశం జరిగింది. ఎంపి,హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మల్లు రవి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఎంపి మల్లు రవి మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియను అర్హులైన ఓటర్లు ఓటరు జాబితా నుంచి తప్పి పోకుండ డివిజన్ల కాంగ్రెస్ అధ్యక్షులు,బూత్ లెవెల్ ఏజంట్లు కలిసి సమన్వయంగా పని చేయాలని ఆదేశించారు.పూర్తి స్థాయి డివిజన్ల కాంగ్రెస్ కమిటి కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలని సమాశంలో ఆయన తెలియజేశారు .హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు సయ్యద్ ఖాలీద్ సైపుల్లా మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియపై హైదరాబాద్ డిసిసి అప్రమత్తంగా ఉందని,డివిజన్ అధ్యక్షులు,బిఎల్ఏల ద్వారా జిల్లాలో అర్హులైన పౌరుల ఓటు హక్కును రక్షించేందుకు పని చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్,చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ముజీబుల్లా షరీఫ్,యాకుత్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కె.రవి రాజతో పాటు పలువురు డివిజన్ అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇంట్లోని 73 గ్రాముల బంగారు ఆభరణాలు మాయం

**జూబ్లీహిల్స్, మే 19, ప్రభాతవార్తః**
స్నేహితురాలికి ఇంటి తాళంచెవులు ఇచ్చి వెళితే ఇంట్లోని దాదాపు 73.5 గ్రాముల బంగారు ఆభరణాలు మాయమైన సంఘటన పంజాగుట్ట ఠాణా పరిధిలో చోటుచేసుకొంది. పంజాగుట్ట పోలీసుల కథనం ప్రకారం.. సోమాజీగూడ బీఎస్ మక్తా ప్రాంతంలో నివసించే మమలి బెహ్రా బయటకు వెళ్లినప్పుడు ఇంటి తాళాంచెవిని డోర్ మ్యాట్ కింద పెట్టి వెళ్లేంది. నాల్గో అంతస్థులో నివసించే స్నేహితురాలు ఎప్పుడైనా అవసరం వచ్చినప్పుడు తాళం చెవి తీసుకొని వాడుకొని తిరిగి మ్యాట్ కింద పెట్టేది. కాగా మే 10న ఇంట్లో పరిశీలించగా ఇంట్లో పెట్టిన 10.5 గ్రాముల బంగారు గొలుసు, 12 గ్రాముల నెక్లెస్, 28 గ్రాముల బంగారు గాజులు, 12 గ్రాముల 2 ఉంగరాలు, మూడు జతల పోల, 5 గ్రాముల చెవిపోగులు తదితర ఆభరణాలు కనిపించలేదు. దీనికితోడు ఇంటి తాళం చెవి మారినట్లు గుర్తించారు. ఈ మేరకు మమలి బెహ్రా పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్టీసీ బస్సులో బంగారు పోగులు మాయం

**జూబ్లీహిల్స్, మే 19, ప్రభాతవార్తః**
ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న నిమ్స్ నర్సింగ్ అధికారి హ్యాండ్ బ్యాగ్‌లోని బంగారు ఆభరణాలు మాయమైన సంఘటన పంజాగుట్ట ఠాణా పరిధిలో చోటుచేసుకొంది. పంజాగుట్ట పోలీసుల కథనం ప్రకారం.. నిమ్స్ ఆసుపత్రిలో నర్సింగ్ ఆఫీసర్‌గా పనిచేసే లక్ష్మీ జమున సోమవారం ఉదయం నిమ్స్ వెనుక మార్గం వద్ద ఆర్టీసీ బస్సు దిగింది. బస్సు దిగిన తరువాత హ్యాండ్ బాగ్ పరిశీలించగా జిప్ తెరిచి కనిపించింది. బ్యాగులో పెట్టిన 3.5 గ్రాములున్న మూడు జతల బుట్టలు కనిపించలేదు. బస్సులో ఆమె పక్కన కూర్చొన్న సౌమ్య అనే మహిళ సెల్‌ఫోన్ సైతం హ్యాండ్‌బ్యాగ్‌లో కనపించలేదు. గుర్తుతెలియని మహిళ ఈ చోరికి పాల్పడి ఉంటదని అనుమానిస్తూ పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## డబ్బు, నగల కోసం కత్తితో యువతికి బెదిరింపులు

**జూబ్లీహిల్స్, మే 19, ప్రభాతవార్తః**
జూబ్లీహిల్స్ పరిధిలో ట్రాన్స్ కమ్యూనిటీ కోసం పనిచేస్తున్న ఓ యువతిని కత్తితో బెదిరించి డబ్బులు, బంగారం డిమాండ్ చేసిన ఘటనలో ఒక యువకుడిపై కేసు నమోదైంది. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా నర్సాపురం ప్రాంతానికి చెందిన యువతి(24) ప్రస్తుతం జూబ్లీహిల్స్‌లోని గాయత్రి హిల్స్ ప్రాంతంలో నివసిస్తుంది. ఆమె 'మసాజర్ రిపబ్లిక్' అనే వెబ్‌సైట్‌లో ట్రాన్స్ కమ్యూనిటీ సభ్యులతో పరిచయాల కోసం యూజర్ ఐడీ సృష్టించగా, ఆసక్తి ఉన్నవారిని ఆమె వాట్సాప్ నంబర్‌కు మళ్లించే విధంగా తయారుచేసింది. ఈ క్రమంలోనే మే 17 మరియు 18 తేదీల్లో శివ పేరుతో వాట్సాప్ ద్వారా పరిచయమయ్యాడు. పరస్పర అంగీకారంతో అతడు జూబ్లీహిల్స్‌లోని ఆమె నివాసానికి వచ్చాడు. ఇంటికి వచ్చిన అనంతరం శివ వంటగదిలోని కత్తిని తీసుకుని ఆమెను బెదిరిస్తూ రూ.5 లక్షలు నగదు ఇవ్వాలని, ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు అప్పగించాలని బెదిరించాడు. అయితే యువతి ధైర్యంగా వ్యవహరించి, పొరుగున ఉన్న మరో ఇద్దరు మహిళలను పిలిచి వారి సహాయంతో, నిందితుడిని అదుపులోకి తీసుకుని జూబ్లీహిల్స్ పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వివాదస్పదంగా సోషల్ మీడియా పోస్టుల వ్యవహారం

**జూబ్లీహిల్స్, మే 19, ప్రభాతవార్తః**
ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోషల్ మీడియా పోస్టుల వ్యవహారం వివాదాస్పదంగా మారింది. తెలంగాణ రన్నర్స్ వ్యవస్థాపకుడు డాక్టర్ మురళీధర్ బాబి ఫిర్యాదు మేరకు సోమ జగన్ రెడ్డి, మహేష్ తూము, శ్రీకాంత్ తాడూరిపై ఫిల్మ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. సొసైటీ ఫర్ తెలంగాణ రన్నర్ అడ్మిన్లుగా ఉన్న నిందితులు తెలంగాణ రన్నర్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాపై అవమానకరమైన పోస్టులు ప్రచారం చేశారు. ఆ ఖాతా నకిలీదని, ఇంపర్సనేషన్ చేస్తోందని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి ఆ అకౌంట్‌ను బ్లాక్ చేయాలని సూచించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా, తెలంగాణ రన్నర్ పేరిట నిర్వహించిన రన్ కార్యక్రమాన్ని సొసైటీ ఫర్ తెలంగాణ రన్నర్స్ పేరిట నిర్వహించినట్లు చూపించి ప్రజలను తప్పుదోవ పట్టించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన ఫిర్యాదు మేరకు ముగ్గురిపై ఫిల్మ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జాతీయస్థాయిలో బివిఆర్ఐటి విద్యార్థుల ప్రతిభ




విజేతలకు ప్రైజ్‌మనీతోపాటు ప్రశంసాపత్రాలతో ప్రతినిధులు

**నర్సాపూర్, మే 19, ప్రభాతవార్త:**

నర్సాపూర్ సమీపంలోని బివిఆర్ఐటి విద్యార్థులు బెంగుళూరులో నిర్వహించబడిన జాతీయస్థాయి సాంకేతిక పోటీలో మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. ఐటీలో ప్రముఖ సెమీకండక్టర్ సంస్థ ఆర్మ్ హోల్డింగ్స్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన ఆర్మ్ భారత్ ఏఐ ఛాలెంజ్ పోటీల్లో బివిఆర్ఐటి విద్యార్థులు ప్రథమ విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి పోటీల్లో సమస్యా విభాగం-5వ కేటగిరిలో కళాశాలకు చెందిన అబ్ ఆస్టో జట్టు విజేతలుగా నిలిచి ప్రథమ బహుమతిని కైవసం చేసుకున్నారు. ఈ ప్రాజెక్టుకు కళాశాల అధ్యాపకులు డా.యు.జ్ఞానేశ్వరాచారి మార్గదర్శకత్వం వహించారు. ఆయన పర్యవేక్షణలో బివిఆర్ఐటికి చెందిన మూడవ సంవత్సరం ఈసీఈ విద్యార్థులు చేరాల రోహన్‌కుమార్, కార్తీక్ పాకాల ఆత్మారామ్‌లు సాంకేతికపరిజ్ఞానంతో వినూత్నప్రాజెక్టు రూపొందించారు. ఈప్రాజెక్ట్ జాతీయస్థాయిలో విశేష ప్రశంసలు అందుకుంది. అంతేగాక విజేతలుగా నిలిచిన బివిఆర్ఐటి విద్యార్థులకు లక్ష రూపాయల ప్రైజ్ మనీతోపాటు ప్రశంసాపత్రాలను అందజేసి, విద్యార్థులను అభినందించారు.

## నైపుణ్యాభివృద్ధికి ఫ్యూచర్ ఎక్స్5

**పటాన్‌చెరు, మే 19, ప్రభాతవార్త:**

పరిశ్రమకు సంబంధించిన జ్ఞానాన్ని, భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే నైపుణ్యాలను విద్యార్థులకు అందించడానికి ఫ్యూచర్ ఎక్స్5 పేరిట ఒక చైతన్యవంతమైన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమ శ్రేణికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం శ్రీకారం చుట్టింది. గీతం శిక్షణ, నియామక విభాగం దీనిని ఏర్పాటు చేస్తున్నట్టు డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ మంగళవారం వెల్లడించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ఆయా సెషన్లలో చురుకుగా పాల్గొనాలని డాక్టర్ రోజీనా మాథ్యూ సూచించారు.

## ఊపందుకున్న ఉపాధి పనులు



ఉపాధి పనులు చేపడుతున్న కూలీలు

**చిన్నశంకరంపేట, మే 19, ప్రభాతవార్త:**

ప్రజలకు అన్ని కాలాల్లో ఉపాధి కల్పించి ఆర్థికంగా బలోపేతం చేయడానికి కేంద్రప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ప్రస్తుతం మండలంలో ఉపాధిహామీ పనులు జోరుగా సాగుతున్నాయి. మండలంలోని 31 గ్రామ పంచాయతీల్లో 5వేలకు పైగా జాబ్ కార్డులుండగా, కూలీల సంఖ్య 10వేలకు పైగా ఉన్నారు. ప్రతి రోజూ కూలీలు ఉపాధి హామీ పనులకు హాజరవుతున్నారని తెలిపారు. ఎండతీవ్రత కారణంగా ప్రతి రోజూ ఉదయం 5:30 గంటల నుండి 10:30 గంటల వరకే కూలీలు పనులకు వెళ్తున్నారు. వడదెబ్బకు గురికాకుండా అధికారులు, నిర్వాహకులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఉపాధి హామీ పనులకు కూలీల సంఖ్య పెంచడానికి ఏపీవో రాజ్ కుమార్, టీఎలు సంపత్‌లు గ్రామాల్లోకి వెళ్లి జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ పనులకు రావాలని అవగాహన కల్పించారు. గ్రామాల్లో చెరువు పూడికతీత పనులు, రోడ్డు మట్టి పనులు ఇతర పనులు జరుగుతున్నాయి. చాలా గ్రామాల్లో కూలీలకు త్రాగునీటితో సహా అన్నిసౌకర్యాలు కల్పించినప్పటికి, కొన్ని గ్రామాల్లో మాత్రం పట్టించుకునే కరువయ్యారు. ఉదయం 7 గంటలకే ఎండలు అధికంగా కొడుతున్నాయని, గుడారాలను ఏర్పాటు చేయాలని కూలీలు కోరుతున్నారు.

**కూలీల సమస్యను పరిశీలిస్తాం...**
**-ఎంపిడివో దామోదర్**

ఉపాధి హామీ కూలీలకు గుడారాలను, త్రాగునీటిని ఏర్పాటు చేయడం లేదని తన దృష్టికి వచ్చిందని, ఈ విషయంపై క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటానని ఎంపిడివో దామోదర్ తెలిపారు. కూలీలను ఇబ్బందులు పెడితే చర్యలు తీసుకోవాలని ఏపీవో రాజ్‌కుమార్‌కు సూచించినట్లు ఆయన తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా కిరణ్‌గౌడ్

**హవేళీఘనపూర్, మే 19, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ మండల నూతన అధ్యక్షుడిగా గుండారం కిరణ్‌గౌడ్‌ను నియమిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎ.ఆంజనేయులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మదనపల్లి రోహిత్‌రావుకు గుండారం కిరణ్‌గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సాయిలు, రాములు, నాయకులు శ్రీధర్‌యాదవ్, యాదగౌడ్, సాయిలు, రాజు, మల్లేశం, సింహంరావ్ తది తరులు పాల్గొన్నారు.

## ఆదర్శ విద్యార్థుల ప్రతిభ



అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

**చిన్నశంకరంపేట, మే 19, ప్రభాతవార్త:**

మండలలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా అన్ని రంగాల్లోనూ అద్భుతమైన ప్రతిభను కనబరుస్తున్నారు. భాగ్యనగరంలోని గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న యూనైటేడ్ నేషన్ సదస్సులో మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. బాలకార్మికు వ్యవస్థ నిర్మూలన, బాలికల సంరక్షణ వంటి అంశాలపై ప్రెస్ సభ్యుడిగా వ్యవహరించిన చైతన్య తేజకు స్పెషల్ మెన్షన్ అవార్డు వచ్చిందని, బెస్ట్ డెలిగెట్ హైకమండేషన్‌గా అభిజ్ఞలు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు వాణిదత్ తెలిపారు. విద్యార్థులకు మంచిశిక్షణ అందించిన కోచ్ లింగమయ్యను విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు అభినందించారు.

## మాజీ కౌన్సిలర్ కొత్తగొల్ల కృష్ణకు ఘననివాళి

**సదాశివపేట, మే 19, ప్రభాతవార్త:**

సదాశివపేట పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్, మాజీ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొత్తగొల్ల కృష్ణ మృతిపట్ల పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయన అనారోగ్యంతో మృతిచెందారు. ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసిన కృష్ణ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన భార్య అనురాధ మాజీ మున్సిపల్ చైర్మన్‌గా సేవలందించగా, కుమారుడు సోమశేఖర్ ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్‌గా కొనసాగుతున్నారు. కృష్ణ మృతివార్త తెలిసినవెంటనే సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ నివాళులర్పించారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, 8వ వార్డు ప్రజలు పెద్ద ఎత్తున ఆయన అంతిమయాత్రలో పాల్గొని చివరి వీడ్కోలు పలికారు. పలువురు నాయకులు మాట్లాడుతూ కృష్ణ మరణం పట్టణ ప్రజలకు తీరని లోటని ఆవేదన వ్యక్తంచేశారు.

# ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

### వంటేరు ప్రతాప్‌రెడ్డి



ధాన్యాన్ని పరిశీలిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, మే 19 (ప్రభాతవార్త):** రైతులు పండించిన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ గజ్వేల్‌నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం గజ్వేల్‌లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో వరి, పొద్దుతిరుగుడు ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల పంటలను కొనుగోలు చేయలేని కాంగ్రెస్ దద్దమ్మ ప్రభుత్వం గద్దె దిగాలన్నారు. ఏ సెంటర్‌లో చూసినా 50 లారీల ధాన్యం ఉందని, కనీసం రోజుకు ఒక లారీ కూడా పంపకపోవడం దారుణమన్నారు. అధికారులు, రైస్ మిల్లర్లు దళారీ వ్యవస్థతో కుమ్మక్కై రైతులను ఆంక్షలతో నట్టేట ముంచుతున్నారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. పొద్దుతిరుగుడు పంటలను మార్కెట్ యార్డుకు తరలించి రెండు నెలలు గడుస్తున్నా కొనుగోలు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. పంటల కొనుగోలు ఆలస్యం అవుతుండడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, గజ్వేల్ నియోజకవర్గ వ్యాప్తంగా కొనుగోలు సెంటర్లలో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గన్నీ బ్యాగులను సైతం అందుబాటులో ఉంచడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిచి కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ఆంక్షలు లేకుండా గిట్టుబాటు ధర కల్పిస్తూ కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాజీవ్ రహదారులపై వేలాది మంది రైతులతో పెద్దఎత్తున దిగ్బంధం చేసి వంటావార్పు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, మండల అధ్యక్షుడు బెండె మధు, బొల్లారం ఎల్లయ్య, మామిడి శ్రీధర్, కాముని మురళి, కోట బాబు, మమత పోచయ్య, మర్కంటి కనకయ్య, శ్రీనివాస్‌రెడ్డి, మద్ది రాజిరెడ్డి, గాలెంక నర్సింలు, అశోక్‌రావు, పాల రమేష్‌గౌడ్, రఘుపతిరెడ్డి, అహ్మద్ పాల్గొన్నారు.



దుద్దెడలో జనగణనను పరిశీలిస్తున్న అధికారులు

## జనగణనను పరిశీలించిన తహసీల్దార్

**కొండపాక, మే 19, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని దుద్దెడలో జరుగుతున్న జనగణను 2026 ప్రక్రియను మంగళవారం తహసీల్దార్ మల్లికార్జున్ రెడ్డి, ఎంఈఒ శ్రీనివాస్‌రెడ్డి కలిసి పరిశీలించారు. ఎన్యుమరేటర్ భాగ్యలక్ష్మి చేస్తున్న బ్లాక్‌ను వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఎపిపిలో ఎన్యుమరేటర్‌లు ఏ విధంగా నమోదు చేస్తున్నారు, హౌజ్ లిస్టింగ్ ఎలా చేస్తున్నరని పరిశీలించారు. ప్రజల నుండి స్పందన ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు.

## వన్‌టౌన్ సిఐ మహేందర్‌రెడ్డికి సత్కారం



నూతనంగా విచ్చేసిన వన్‌టౌన్ సీఐని సత్కరిస్తున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, మే 19, ప్రభాతవార్త :** వన్ టౌన్ సీఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మహేందర్‌రెడ్డిని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ చెందిరెడ్డి నరేందర్‌రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి మెమోంటోనే అందజేసి శాలువాతో ఘనంగా సత్కారించారు. ఈ సందర్భంగా సీఐ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి ఎంతో దోహదం చేయడంతోపాటు యువత తప్పుదారి పట్టకుండా చూస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ విద్యాతోపాటు క్రీడారంగంలో మెరుగైన ప్రదర్శన కనబరిచి తల్లిదండ్రులకు, దేశానికి మంచి పేరు తేవాలన్నారు. కార్యక్రమం లో బాలరాజ్, రమేష్, శ్రీను, నరేష్, నాగేందర్, సుమన్ పాల్గొన్నారు.

## జనగణనకు సహకరించండి

### సర్పంచ్ కనకయ్య

**ములుగు, మే 19 (ప్రభాతవార్త):** జిల్లా కలెక్టర్ హైమావతి, జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి రవికుమార్ ఆదేశాల మేరకు ములుగు మండలకేంద్రంలో 2027 భారత జనగణన, జనాభా గణన కార్యక్రమంలో పాల్గొని అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ములుగు సర్పంచ్ కనకయ్య తెలిపారు. జనాభా లెక్కల కోసం వచ్చిన అధికారులకు ప్రతి ఒక్కరు సహకరించి వివరాలను తెలపాలని సూచించారు. జనాభా లెక్కింపులో పాల్గొని సామాజిక సంక్షేమం, ప్రాతీయ అవసరాల గుర్తింపు, భవిష్యత్తు ప్రణాళిక, కుటుంబ సభ్యుల వివరాలు, నివాస పరిస్థితుల వివరాలను మీ వద్దకు వచ్చే ఎన్యుమరేటర్లకు తెలుపాలని కోరారు. గ్రామపంచాయతీ వద్ద కళా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, గ్రామపంచాయతీ సిబ్బందితో పాటు కళాకారులు శ్యాంసుందర్, కనకయ్య, హరిప్రసాద్, బిక్షపతి, రత్నం, శ్రీనివాస్, సిద్దులు, శైలజ పాల్గొన్నారు.




మర్కుక్‌లో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న సెంట్రింగ్ కార్మికులు

## సెంట్రింగ్ కార్మికుల నిరసన ర్యాలీ

**మర్కుక్, మే 19 (ప్రభాతవార్త):** పెరిగిన ఐరన్ ధరలకు అనుగుణంగా పనుల రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ మర్కుక్‌లో మంగళవారం కార్మికులు వంటావార్పు, నిరసన ర్యాలీ నిర్వహించారు. నిర్మాణ రంగంలో నిత్యావసర వస్తువుల ధరలు, ముఖ్యంగా ఐరన్ ధరలు భారీగా పెరగడంతో తమపై ఆర్థిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అమలులో ఉన్న రేట్లతో పనులు చేయడం కష్టంగా మారిందని పేర్కొన్నారు. కార్మికుల శ్రమకు తగిన గౌరవం, సరైన వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, కాంట్రాక్టర్లు స్పందించి సెంట్రింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఆర్‌కెవిఎస్ మండల అధ్యక్షుడు అంకిరెడ్డిపల్లి నర్సింలు, సెంట్రింగ్ యూనియన్ నాయకులు కొంతం కిషన్, బాబు, నిజామొద్దీన్, ప్రశాంత్, ఎస్‌కె.ములాన్, పాషా, రాజు, ఆసిఫ్, ప్రమోద్‌కుమార్, నాగరాజు, దశరథ, స్వామి, కనకయ్య, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో పిఎం విశ్వకర్మ పథకం అమలు : కౌన్సిలర్

**జహీరాబాద్, మే 19 ప్రభాతవార్త :** కుటుంబ వృత్తులు, సంప్రదాయ కుల వృత్తులను బలోపేతం చేస్తూ, ఆయా వర్గాల జీవనోపాధికి, నైపుణ్యం కల్పించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని దేశ వ్యాప్తంగా అమలు చేస్తోందని జహీరాబాద్ పురపాలక సంఘం 36వ వార్డు కౌన్సిలర్ అప్పం శ్రావణ్‌కుమార్ పేర్కొన్నారు. ఈపథకంలో భాగంగా జహీరాబాద్ పట్టణానికి చెందిన 30మంది అర్హులైన లబ్ధిదారులకు కుట్టుమిషన్లను పంపిణీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. అందుకు సంబంధించిన మిషన్లు మంగళవారం జహీరాబాద్ పోస్టాఫీస్‌కు రాగా బీజేపీ నేతలతోకలిసి వాటిని పరిశీలించారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పూల సంతోష్, కౌన్సిలర్ బొగ్గుల సంతోష్, రాష్ట్ర నాయకులు సుధీర్ బండారి, సురేష్ పూరి తదితరులు పాల్గొన్నారు.

## 17వ వార్డులో పేరుకుపోయిన చెత్త

**గజ్వేల్ టౌన్, మే 19 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని 17వ వార్డులోగల చిక్కుడు బస్తి, సరస్వతి శిశుమందిర్, రిజిస్ట్రేషన్ ఆఫీస్, కోటమైసమ్మ ఆలయం సమీపంలోగల మోరీలలో చెత్త పేరుకుపోయిందని బిఆర్ఎస్ నేత కళ్యాణ్‌కార్ నర్సింగరావు పేర్కొన్నారు. మంగళవారం మాట్లాడుతూ మురికికాల్వలో చెత్త పేరుకుపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, దోమలు పెరిగిపోయి రోగాల భారిన పడుతున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్, అధికారులు స్పందించి పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేయాలని కోరారు.



మురికికాల్వలో పేరుకుపోయిన చెత్త

## నేటి తరానికి స్ఫూర్తిప్రదాత పుచ్చలపల్లి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, ఆదర్శప్రాయుడు నేటి తరానికి స్ఫూర్తిప్రదాత మహోన్నతమైన వ్యక్తి కామ్రేడ్ పుచ్చపల్లి సుందరయ్య అని సీపీఎం జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి అన్నారు. సిద్దిపేటలోని కార్మిక కర్షక భవనంలో మంగళవారం ఆయన 41వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళితులు, గిరిజనులు, అణగారిన వర్గాల కోసం కృషి చేసిన వారిలో ముందుభాగాన నిలిచారని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం ప్రతి నిధులు కాముని గోపాలస్వామి, రాళ్లబండి శశిధర్, చొప్పరి రవికుమార్, జాలిగపు శిరీష, మద్దూరి యాదగిరి, దండు లక్ష్మీ, సంతోషి, కొండ సంజు, బత్తుల అభిషేక్ బాన్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## వెలికట్లలో పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి

**కొండపాక, మే 19, ప్రభాతవార్త :** పుచ్చలపల్లి సుందరయ్య జీవితాంతం పేదల హక్కులకు, కార్మికులు, రైతులు అణగారిణవర్గాల అభ్యున్నతిన కోసం పోరాటాలు చేసిన గొప్ప వ్యక్తి అని సిపిఎం మండల కార్యదర్శి అమ్ముల బాల్‌నర్సయ్య కొనియాడారు. మంగళవారం వెలికట్లలో పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు చేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొమురవెల్లి కనకయ్య, బెల్లమయ్య, అమ్ముల పెద్ద పర్శరాములు, అమ్ముల ఎల్లయ్య, సత్తయ్య, మెరుగు శివరాజయ్య, బుచ్చయ్య, నర్సింలు, మెరుగు నర్సింలు, భూమయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ లైఫ్ ఇన్స్యూరెన్స్‌లను సద్వినియోగం చేసుకోవాలి

**సిద్దిపేట రూరల్, మే 19, ప్రభాతవార్త :** డిగ్రీ కలిగిన ప్రతి ఒక్కరూ పోస్టల్ లైఫ్ ఇన్సురెన్స్ తీసుకోవాలని పోస్టుమాస్టర్ కరుణాకర్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట హెడ్ పోస్టాఫీసులో పోస్టల్ లైఫ్ ఇన్సురెన్స్ పాలసీ తీసుకున్న ఇర్కోడు గ్రామానికి చెందిన బాలగోని సాయికుమార్ ఇటీవల మరణించడంతో పాలసీ బెనిఫిట్స్ రూ.2 లక్షల 53 వేల చెక్కు మంజూరు కావడంతో జిల్లా కేంద్రంలోని హెడ్ పోస్టాఫీసులో బాధితురాలు బాలగోని నాగలక్ష్మీకి మంగళవారం అందజేసి మాట్లాడారు. ప్రైవేటు ఇన్సురెన్స్‌ల కన్నా తక్కువ ప్రీమియంతో ఎక్కువ బోనస్ ఇచ్చే పోస్టల్ లైఫ్ ఇన్సురెన్స్ చాలా లాభదాయకమని ఆయన వివరించారు.

## ఎల్లమ్మతల్లికి ప్రత్యేక పూజలు

**గజ్వేల్, మే 19 (ప్రభాతవార్త):** పేదల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని విఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఊడెం సారిక శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ప్రజ్ఞాపూర్‌లోని గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన ఎల్లమ్మ తల్లి దేవాలయంలో విఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఊడెం సారిక శ్రీనివాస్‌రెడ్డి దంపతులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేదమంత్రోశ్చరణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సారిక శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**ధూళిమిట్ట, మే 19, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదిలో 560కి పైగా మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులను మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఐ ఫౌండేషన్ చైర్మన్ సుతారపు రవీందర్ విద్యార్థుకు ప్రశాంశ పత్రాలను అందించారు. ఐ ఫౌండేషన్ ప్రతిభా పురస్కారం-2026కు ఎంపికైన తుజాలపురం రమ్య, బత్తిని వర్షిని, తుజాలపురం రక్షితలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుముల కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

**ములుగు, మే 19 (ప్రభాతవార్త):** అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బంది పడే పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తుందని సర్పంచుల ఫోరం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొన్యాల బాల్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని క్షీరసాగర్ గ్రామానికి చెందిన మండల రాణమ్మ, వేలేటి కృష్ణారెడ్డిలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందగా పెద్దమొత్తంలో ఖర్చు కావడంతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా రాణమ్మకు రూ.17,500, కృష్ణారెడ్డికి రూ.47,500 చెక్కులు మంజూరు కాగా చెక్కులను సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరంలా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్ల పరశురాం, మాజీ సర్పంచ్ మక్తాల వెంకటేష్, మాజీ ఎంపిటిసి తారక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అత్తెల్లి ప్రవీణ్ జ్యోతి దంపతుల మృతి బాధాకరం

**-మృతుల కుటుంబానికి రూ.5 లక్షలు అందజేత**

**గజ్వేల్, మే 19 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం శేరిపల్లి గ్రామానికి చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకుడు అత్తెల్లి ప్రవీణ్ జ్యోతి దంపతులు సోమవారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగండ్ల నరేంద్రనాథ్ మృతుల కుటుంబసభ్యులను పరామర్శించి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా నరేంద్రనాథ్ మాట్లాడుతూ అత్తెల్లి ప్రవీణ్ జ్యోతి మరణం తీరని లోటని, ఇద్దరు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం బాధాకరమన్నారు. అత్తెల్లి ప్రవీణ్ మంచి మనిషి, అందరి మన్ననలు పొందిన వ్యక్తి అని, నాకు మంచి ఆత్మీయుడని, చిన్న వయస్సులోనే తిరిగిరాని లోకాలకు వెళ్లడం బాధాకరమన్నారు. ఆయన మరణం జీర్ణించుకోలేకపోతున్నానన్నారు. వారి పిల్లలను అన్ని విధాలా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. అత్తెల్లి ప్రవీణ్ జ్యోతి దంపతులు ప్రమాదంలో మృతిచెందడంతో మెదక్ ఎంపి రఘునందన్‌రావు, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, మాజీ కౌన్సిలర్లు సుభాష్‌చంద్రబోస్, దుర్గాప్రసాద్, తుమ్మ శ్రీను వారి కుటుంబాన్ని పరామర్శించారు.

# పశువుల అక్రమ రవాణాపై కఠిన చర్యలు

### మెదక్ జిల్లా ఎస్పీ శీనివాసరావు

**నర్సాపూర్, మే 19 ప్రభాతవార్త :** బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతోపాటు పశువుల అక్రమరవాణాను అరికట్టేందుకు ప్రత్యేకచర్యలు చేపట్టినట్లు మంగళవారం మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం నర్సాపూర్ వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక చెక్‌పోస్టును ఆయన ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులను తరలించే ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని, సంబంధిత అనుమతి పత్రాలు, రవాణా ధృవ పత్రాలు పరిశీలించాలని సూచించారు. తనిఖీచేసిన ప్రతి వాహనం వివరాలను రిజిస్టర్లలో నమోదుచేయాలని, తనిఖీ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. వెటర్నరీ డాక్టర్ నిరంతరం అందుబాటులో ఉండా లని సూచించారు. చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వ హించే సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండా లని, నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమ రవాణా లేదా ఇతర చట్ట విరుద్ధ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంట నే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను ఎస్పీ కోరారు. అనంతరం నర్సాపూర్ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి, పలు అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లోఉన్న కేసుల వివరాలను పరిశీలించిన అనంతరం వాటిదర్యాప్తు పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేసుల విచారణను వేగవంతంగా పూర్తిచేసి బాధితులకు త్వరగా న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు చేపడు తున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదాల నివారణలో భాగంగా ట్రాఫిక్ నియంత్రణ, వాహనదారులకు అవగాహన కార్యక్రమాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు. స్టేషన్‌పరిధిలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి, ముఖ్య కూడళ్లు, ప్రమాదకర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టేషన్‌పరిధిలో నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడిన ఎస్పీ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి శుక్రవారం పోలీసులకు సంబంధించిన సమస్యలను నేరుగా తనను కలిసి వివరించవచ్చని సూచించారు. విధినిర్వహణలో క్రమశిక్షణతో పాటు ప్రజలపట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని తెలిపారు. ఎస్పీవెంట సిఐలు జాన్‌రెడ్డి, సందీప్ రెడ్డి, ఎసై రంజిత్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.




పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు తదితరులు


**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATIOR SANGAREDDY DISTRICT AT: SANGAREDDY.**
**A.B.R.C.F No: 397 OF 2025**

BETWEEN:
**M/s. Shriram Chits (India) Private Limited.**, Sangareddy Branch, Rep by it's: Foreman/Manager cum GPA Holder ...**DISPUTANT**

AND

1. **Mr. Venkat Palakuri**, S/o. P. Mallaiah, Aged about 55 Years, R/o. H.No: 9-85/2, Road No:5, Vidya Nagar Road No:5, Hema Redidency, Pothireddy Pally, Sangareddy District, PIN: 502295, Occ: Business, Borewells.
2. **Mr. P. Bhanu Prasad**, S/o. P. Venkat, Aged about 31 Years, R/o. H.No: 9-85/2, Road No:5, Vidya Nagar Road No:5, Hema Redidency, Pothireddy Pally, Sangareddy District, PIN:502295, Occ: Civil Assistant Surgeon (Contract basis), O/o.The Principal Govt Medical College, Nalgonda. ....**Opponents**

Please take notice that the above dispute is filed against you for recovery of **Rs. 65,004-00** (Sixty five thousand and four only) and the same is posted to Date: **15-06-2026** for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator, Sangareddy District, AT: Sangareddy, PIN: 502285 at 12-00 P.M. if you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator, Sangareddy District, AT: Sangareddy, PIN: 502285 on that day the case will be disposed on its merits as exparte.

(By ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
**G. Venkataramulu**
**Advocate**
**M/s. Shriram Chits (INDIA) PVT Ltd.**
**Sangareddy Branch**

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATIOR SANGAREDDY DISTRICT AT: SANGAREDDY.**
**A.B.R.C.F No: 398 OF 2025**

BETWEEN:
**M/s. Shriram Chits (India) Private Limited.**, Sangareddy Branch, Rep by it's: Foreman/Manager cum GPA Holder ...**DISPUTANT**

AND

1. **Mrs. T. Sreevani**, W/o. T. Raju, Aged about 53 Years, R/o. H.No:7-91, Isnapur X Road, Patancheru Mandal, Isnapur Medak District, PIN: 502307, Telangana State, Occ: Sweeper,EMP Code: 1803920, O/o.ESI Despensary, Patighanapur,Ramchandrapuram,Medak District,Telangana State.
2. **Mr. Ramavath Valya**, S/o. R. Laxman Naik, Aged about 58 Years, R/o. H.No: 5-178, MG Road, Patancheru, Medak District, PIN: 502319, Occ: Wachman, EMP Code: 1803942, O/o. ESI Dispensary, Patighanapur, Government of Telangana State.
3. **Mr. D. Venkateswarlu**, S/o. D. Bujji, Aged about 49 Years, R/o. H.No: 7-48, Sangaredy, Pothireddipally, P.R. Pally, Chowrasta,Medak District, PIN: 502295, Occ: Shift In charge, EMP Code: 3345 O/o.Emmennar Pharma Private Limited,Unit-III,Sy.No 334 &335, Narsapur,Sangareddy Highway,Turkalkhanapur Village, Hotnoora Mandal, PIN: 502296, Telangana State.
4. **Mr. M. Kotam Raju**, S/o Pullam Raju, Aged about 55 Years, R/o. H.No: 1-1-56, Shivapur Colony Sadasivapet, Medak District, PIN: 502291, Occ: Shift Incharge, EMP Code: 3287, O/o. Emmennar Pharma Private Limited, Unit-III, Sy.No: 334 & 335, Narsapur, Sangareddy Highway, Turkal khanapur Village, Hotnoora Mandal, PIN:502296. ....**Opponents**

Please take notice that the above dispute is filed against you for recovery of **Rs. 21,523-00** (Twenty one thousand five hundred and twenty three only) and the same is posted to Date: **15-06-2026** for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator, Sangareddy District, AT: Sangareddy, PIN:502285 at 12-00 P.M. if you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator, Sangareddy District, AT: Sangareddy, PIN: 502285 on that day the case will be disposed on its merits as exparte.

(By ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)
**G. Venkataramulu**
**Advocate**
**M/s. Shriram Chits (INDIA) PVT Ltd.**
**Sangareddy Branch**

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATIOR SANGAREDDY DISTRICT AT: SANGAREDDY.**
**A.B.R.C.F No: 399 OF 2025**

BETWEEN:
**M/s. Shriram Chits (India) Private Limited.**, Sangareddy Branch, Rep by it's: Foreman/Manager cum GPA Holder ...**DISPUTANT**

AND

1. **Mr. Ramavath Nagendar**, S/o. Ramavath Shankar Nayak,Aged about 29 Years, R/o. H.No: 1-56, Rathnya Nayak Thanda,Masanpally Village, Kather Mandel, Sangareddy District, PIN: 502371, Occ: Agriculture Extension Office, EMP Code: 1648370, O/o. Government of Telangana, Department of Agriculture, Borgi Oraad (HQ) Kangti Manda,Sangareddy District.
2. **Mr. Ramavath Rama Rao**, S/o. R. Jethya Nayak, Aged about 30 Years, R/o. H.No:6-100, Masan Pally Thanda, Kather Mandal, Masanpally Village. Sangareddy District, PIN: 502371, Telangna State, Occ: JLM/OP,EMP ID No: 01084314, O/o. Southern Power Distribution Company of Telangana Ltd, Nizampet, Jogipet Division, Telangana State.
3. **Mr. Avuti Venkatesham**, S/o. A. Vittal, Aged about 34 Years,R/o.H.No:1-51/A, Pochamma Colony, Sanjiv Raopet, Marayankhed, Sangareddy District, PIN:502286, Occ: Agriculture Extension Office, EMP Code: 1647963, O/o. Government of Telangana Department of Agriculture, Borgi Oraad (HQ) Kangti Manda,Sangareddy District, Telangana State.
4. **Mr. Ramavath Raju**, S/o. Ramavath Jemla Nayak, Aged about 32 Years, R/o. H.No:7-3, Devunipally, Masan Palle, Medak, Telangana State, PIN: 502371, Occ: Police Constable, EMP Code: 0566646, O/o.Government of Telangana Police Department, Nizamabad City. ....**Opponents**

Please take notice that the above dispute is filed against you for recovery of **Rs. 5,24,358-00** (Five lakh twenty four thousand three hundred and fifty eight only) and the same is posted to Date: **15-06-2026** for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator, Sangareddy District, AT: Sangareddy, PIN:502285 at 12-00 P.M. if you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator, Sangareddy District, AT: Sangareddy, PIN: 502285 on that day the case will be disposed on its merits as exparte.

(By ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)
**G. Venkataramulu**
**Advocate**
**M/s. Shriram Chits (INDIA) PVT Ltd.**
**Sangareddy Branch**

## వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి

**-తహసీల్దార్‌కు విఆర్‌ఎల వినతి**



తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న విఆర్‌ఎలు

**న్యాల్‌కల్, మే 19, ప్రభాతవార్త:**
సాక్షాత్తు శాసనసభలో చేసిన చేసిన హామీని అమలు చేయాలని విఆర్‌ఎలు మంగళవారం తహసీల్దార్ ప్రభులకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా విఆర్‌ఎలు విజయ్, మల్లప్ప, కిరణ్‌లు మాట్లాడుతూ 2020 సెప్టెంబర్ 9న రాష్ట్రప్రభుత్వం శాసనసభలో విఆర్‌ఎలకు పే స్కేలు, వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించినట్లు గుర్తుచేశారు. శాసనసభలో ప్రకటన చేసి 6 సంవత్సరాలు గడుస్తున్నా విఆర్‌ఓలకు పేస్కేలు ఇచ్చింది లేదని వాపోయారు. 3797 మంది విఆర్‌ఎ వారసులకు ఉద్యోగ ఉత్తర్వులు ఇవ్వకుండా గత 3సంవత్సరాలుగా ప్రభుత్వం కాలయాపనచేయడం తగదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వారసులకు ఉద్యోగాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

## సరాఫ్‌పల్లిలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



సరాఫ్‌పల్లిలో రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

**చౌటకూరు, మే 19, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని సరాఫ్‌పల్లిలోనిగ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. రైతులకు పంటలు, ఎరువులు తదితరాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ యాంత్రీకరణ, ఆధునిక పద్ధతులు, మార్కెట్లో గిరాకీ ఉన్న వరిరకాలను పండించడంతో అధిక ఆదాయం పొందవచ్చని వివరించారు. సాగునీటిని ఆదా చేయడంతో రానున్న భావితరాలకు అందించడమే కాకుండా ప్రకృతిపరిరక్షణకు మేలు అవుతుందన్నారు. పంటమార్పిడితో నేలలో సారంపెరిగి పంటల దిగుబడి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు డాక్టర్ వి. హేమలత, డాక్టర్ ఎ.నిర్మల, సర్పంచ్ రామచంద్రారెడ్డి, రైతులు కర్ణం హనుమంతరావు, వెంకటేశం, రామచందర్, సాయిలు, లాజర్ పాల్గొన్నారు.

## బొమ్మారెడ్డిగూడెంను సందర్శించిన స్వచ్ఛ భారత్ మిషన్ జిల్లా కో-ఆర్డినేటర్

**చౌటకూరు, మే 19, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని బొమ్మారెడ్డిగూడెంను స్వచ్ఛభారత్ మిషన్ జిల్లా కో-ఆర్డినేటర్ స్వామి ఎపిఒ రామ్మోహన్‌తో కలిసి సందర్శించారు. గ్రామంలో సామూహిక మరుగుదొడ్లు, డ్రైన్ అండ్ ఇంకుడుగుంత స్థలాలను పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ జైపాల్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి నరేష్, సర్వన్‌నాయక్, గణపతినాయక్, మూడ్ రాజు, సంతోష్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరేణుక ఎల్లమ్మను దర్శించుకున్న మాజీ చైర్మన్

**చౌటకూరు, మే 19, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని వెండికోలులో కొలువున్న శ్రీరేణుక ఎల్లమ్మ ఉత్సవాలు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయి. శ్రీరేణుక ఎల్లమ్మ జాతరకు రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీచైర్మన్ మఠం బిక్షపతి ముఖ్యఅతిథిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## బ్లాక్ బెల్ట్ విద్యార్థులకు సినీనటుడు సుమన్ చేతుల మీదుగా సర్టిఫికెట్ల పంపిణీ



విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేసిన నటుడు సుమన్ తదితరులు

**నర్సాపూర్, మే 19, ప్రభాతవార్త:**
హైదరాబాదులో సోమవారం జరిగిన రెంజుకి చోటో ఖాన్ స్పోర్ట్ కరాటే అకాడమీ ఇండియా వారి ఆధ్వర్యంలో బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులకు సినీ నటుడు సుమన్ చేతుల మీదుగా బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈకరాటే పోటీలో బ్లాక్ బెల్ట్ సాధించినవారిలో ఎం.శ్రీకాంత్, ఎం.సాయి, ఎం.సిద్ధార్థ, జి.చందన, జి.నరేందర్, ఎం.లక్ష్మీప్రసన్న, పి.భార్గవి బ్లాక్ బెల్ట్ సాధించగా వీరిని నటుడు సుమన్ అభినందించారు. కార్యక్రమంలో మాస్టర్ ఎం.నగేష్, జి.అశోక్, నవీన్‌కుమార్, ఎం.ప్రసన్న, నాగేంద్ర, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేట కాంగ్రెస్‌కు కొత్త జోష్

**-మండల అధ్యక్షుడిగా బండారు మహేందర్‌రెడ్డి నియామకం**

**రామాయంపేట, మే 19, ప్రభాతవార్త:**
మెదక్ నియోజకవర్గ పరిధిలోని మండల కాంగ్రెస్ కమిటీలకు నూతన అధ్యక్షులను నియమిస్తూ టిపిసిసి కీలకనిర్ణయం తీసుకుంది. ఇందులోభాగంగా రామాయంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా మండల పరిధిలోని ఆర్. వెంకటాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బండారు మహేందర్‌రెడ్డిని నియమించారు. ఈసందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీ బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తలకు అండగా నిలుస్తానని తెలిపారు. మహేందర్‌రెడ్డి నియామకంపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తంచేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## బద్రిగూడెంలో ఊపందుకున్న అభివృద్ధి పనులు



అభివృద్ధి పనుల నిర్మాణాన్ని గ్రామస్థులతో కలిసి పరిశీలిస్తున్న సర్పంచ్

**చౌటకూరు, మే 19, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని బద్రిగూడంలో అభివృద్ధిపనులు జోరుగా కొనసాగుతున్నాయని గ్రామసర్పంచ్ బైరు భాస్కర్ పేర్కొన్నారు. గ్రామంలో అంగన్‌వాడీ భవననిర్మాణం పనులు ఊపందుకున్నాయన్నారు. గ్రామస్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేకదృష్టిని సారించినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామంలో కాలువలశుభ్రత, వీధిదీపాల నిర్వహణలాంటి పనులకు ఆటంకంలేకుండా కొనసాగిస్తున్నామన్నారు. గ్రామాభివృద్ధికి ప్రజలసహకారం అవసరమని గుర్తుచేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, బిఆర్‌ఎస్ నాయకులు మల్లేష్, గ్రామ బిఆర్‌ఎస్ అధ్యక్షులు కృష్ణ, శ్రీరామ్‌రెడ్డి, రాములు, నరసింహాగౌడ్, యాదయ్య, దుభాచి శ్రీనివాస్, బాలరాజు, శ్రవణ్, జనార్ధన్, లక్ష్మీ, శ్రీకాంత్, కుమార్, కృష్ణ, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షునిగా మోహన్‌నాయక్



ఎమ్మెల్యే రోహిత్‌రావును కలిసిన మోహన్‌నాయక్

**చిన్నశంకరంపేట, మే 19, ప్రభాతవార్త:**
చిన్నశంకరంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కామారం తండా సర్పంచి, సర్పంచులఫోరం మండలాధ్యక్షుడు మోహన్‌నాయక్ ఎన్నికయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ ఒక ప్రకటన విడుదల చేశారు. తనపై నమ్మకంతో పార్టీ అధ్యక్ష పదవిని ఇచ్చిన మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు, కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంతరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్‌కు మోహన్‌నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ నాయకులను, కార్యకర్తలను కలుపుకొని పూర్తి సమన్వయంతో మండలంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదిగేందుకు కృషిచేస్తానని తెలిపారు. కార్యకర్తలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు.

## మున్సిపాలిటీ టాపర్ హైమద్‌కు సన్మానం



విద్యార్థి హైమద్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**గుమ్మడిదల, మే 19, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మున్సిపాలిటీకి చెందిన విద్యార్థి హైమద్ పదోతరగతి ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచి 576 మార్కులు సాధించి గుమ్మడిదల మున్సిపాలిటీ ప్రాంతంలో ప్రథమ స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ సిహెచ్ కుమార్‌గౌడ్ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నతశిఖరాలను అధిరోహించవచ్చని పేర్కొన్నారు. హైమద్ సాధించిన విజయం గుమ్మడిదల ప్రాంతానికి గర్వకారణమని అన్నారు. విద్యార్థి తండ్రి మునీర్‌తోపాటు కుటుంబసభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యారెడ్డి, గిద్దె విజయచక్రపాణి, కుమార్‌గౌడ్, నాయకులు వెంకటరామిరెడ్డి, సత్యనారాయణలు పాల్గొని విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతో అన్నదాతల అరిగోస



తహసీల్ధార్‌కు వినతి పత్రం అందిస్తున్న బిజెపి నాయకులు

**హవేలీఘనపూర్, మే 19, ప్రభాతవార్త:**
ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో అన్నదాతలు అరిగోస పడుతున్నారని బిజెపి మెదక్ జిల్లా బిజెపి కిసాన్‌మోర్చా అధ్యక్షుడు సత్యనారాయణ, మండలాధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం హవేలీ ఘనపూర్ మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్లక్ష్యంపై బిజెపి ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ మండల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అధికారుల, రైస్ మిల్లుల నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని బిజెపి నాయకులు మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**లారీల కొరత-నిలిచిపోయిన రవాణా...**
కొనుగోలు కేంద్రాల్లో కాంటా (తూకం) వేసిన వడ్లు సగానికి సగం కూడా ఇంకా రైస్ మిల్లులకు తరలించలేదు. లారీలు సకాలంలో రాకపోవడం వల్ల వడ్ల బస్తాలు వారం రోజుల పాటు సొసైటీల వద్దనే మూలపడి ఉంటున్నాయన్నారు. ప్రస్తుతం ఉరుములతోకూడిన అకాలవర్షాలు పడుతుండటంతో తూకంవేసిన ధాన్యం తడిసి ముద్దవుతుందన్నారు. కాంటా అయిన బస్తాలను కాపాడటానికి కనీసం టార్పాలిన్ కవర్లు కూడా ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు. తీవ్రమైన ఎండల కారణంగా రైతులు కొనుగోలు కేంద్రాల వద్దనే ఉంటూ ఎండదెబ్బకు గురవుతున్నారని, కాబట్టి తక్షణమే ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద వైద్య సదుపాయాలు, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. రేవంత్ సర్కార్ ఇప్పటికైనా నిద్ర మత్తు వీడి క్షేత్రస్థాయి పరిశీలన జరపాలని, యుద్ధప్రాతిపదికన వడ్లను కొనుగోలుచేసి మిల్లులకు తరలించకపోతే, బిజెపి ఆధ్వర్యంలో మెదక్ జిల్లావ్యాప్తంగా భారీ ఎత్తున రాస్తారోకోలు, ఆందోళనలు చేపడతామని నాయకులు హెచ్చరించారు. అన్నదాతల ఉసురు తగలకుండా ఉండాలంటే ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్‌రెడ్డి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే, జిల్లా నాయకులు శ్రీపాల్, మండల ప్రధాన కార్యదర్శి ప్రభు, ఓబిసి మోర్చా మండలాధ్యక్షుడు సత్యం, మండల కార్య దర్శి సురేందర్‌గౌడ్, బిజెవైఎం నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి, మండల బిజెపి కార్యకర్తలు, రైతులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి



నివాళులు అర్పిస్తున్న దృశ్యం



నివాళులర్పిస్తున్న సిపిఎం పార్టీ నాయకులు



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు మల్లేషం

**చౌటకూరులో...**

**చౌటకూరు, మే 19, ప్రభాతవార్త:**
భారత కమ్యూనిస్టు ఉద్యమనేత, ప్రజానాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతిని మండల పరిధిలోని శివంపేటగ్రామ శివారులోని సిబిఎల్ పరిశ్రమలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. సుందరయ్య చిత్రపటానికి యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి.బాగారెడ్డి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో పర్మనెంట్ యూనియన్ నాయకులు, కాంట్రాక్ట్‌కార్మికులు పాల్గొన్నారు.

**నర్సాపూర్‌లో...**

**నర్సాపూర్, మే 19, ప్రభాతవార్త:**
పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని మంగళవారం నర్సాపూర్ పట్టణంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు. పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలువేసి, నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు నాఘభూషణం, కుమార్, చందర్, రాములు, ఎల్లయ్య, కృష్ణ, యాదగిరి పాల్గొన్నారు.

**వెల్దుర్తిలో...**

**వెల్దుర్తి, మే 19, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన వెల్దుర్తిలో సిపిఎంపార్టీ మండల కమిటీ నాయకుడు మలేషియా ఆధ్వర్యంలో మంగళవారం పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిపిఎం మండలశాఖ నాయకుడు గౌరి, గ్రామపంచాయతీ హమాలీ సంఘం నాయకులు వెంకట్, లక్ష్మణ్, బాబు, మైసయ్య, సుదర్శన్, కార్మికసంఘం నరేందర్, రైతుసంఘం రాములు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జొన్నల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**మునిపల్లి, మే 19, ప్రభాతవార్త:**
రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖామంత్రి దామోదర రాజానర్సింహ ప్రత్యేకకృషితో మునిపల్లి, రాయికోడ్ మండలాల్లో బుధవారం జొన్నల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్టు మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ మద్దతుధర క్వింటాల్‌కు రూ.3699 చొప్పున ఉంటుందన్నారు. మునిపల్లి, రాయికోడ్ మండలాల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## సబ్బండ కులాల రాజ్యాధికారమే ధ్యేయం

**-తెరాస జిల్లా నాయకులు రమేష్‌గౌడ్**



కవితను కలిసిన జిల్లా నాయకులు రమేష్ గౌడ్

**హవేళీఘనపూర్, మే 19, ప్రభాతవార్త:**
తెలంగాణ రక్షణ సేన భావజాలాన్ని గ్రామస్థాయి వరకు తీసుకెళ్లేందుకు నెల రోజుల పాటు వాడవాడనా టిఆర్‌ఎస్ జెండా పండుగలు నిర్వహించాలని ఆ పార్టీ జిల్లా నాయకులు రమేష్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా మంగళవారం హవేళిఘనపూర్‌లో మాట్లాడుతూ.. పార్టీ పిలుపు మేరకు నేటి నుండి జూన్ 20 వరకు రాష్ట్ర రాజధాని, జిల్లా కేంద్రాలతో పాటు నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి వరకు పెద్ద ఎత్తున టిఆర్‌ఎస్ జెండాపండుగ నిర్వహించాలని, అలాగే పార్టీ ఆవిర్భావసభలో తెలిపిన పార్టీ విధానాలను, పాంచజన్య సిద్ధాంతాలను ప్రజలకు వివరించవలసిందిగా పార్టీ నాయకులను కార్యకర్తలకు సూచించారు. రాజకీయ చైతన్యం నిండిన ఒక బలమైన జనసమూహాన్ని ప్రజా ఉద్యమాల కోసం నిర్మిద్దామని ఆయన పిలుపునిచ్చారు.

## నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతి



మంత్రికి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

**గుమ్మడిదల, మే 19, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మున్సిపాలిటి పరిధిలో అభివృద్ధి పనుల కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని మున్సిపల్ చైర్మన్ సిహెచ్ కుమార్‌గౌడ్ తెలంగాణ రాష్ట్ర కార్మిక ఉపాధిశిక్షణ కర్మాగారాలు, గనులు, భూగర్భశాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకోసం పలు అభివృద్ధి పనులను చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. పట్టణ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ పనులను అత్యవసరంగా చేపట్టాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి తగిన నిధులు విడుదల చేయాలని చైర్మన్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్‌గౌడ్, అధికారులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## చురుకుగా సాగుతున్న జనగణన



జనగణన నిర్వహిస్తున్న అధికారులు

**జహీరాబాద్, మే 19, ప్రభాతవార్త:**
జనగణన కార్యక్రమంలో భాగంగా జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో గృహాలగణన నమోదు కార్యక్రమం చురుకుగా కొనసాగుతోంది. మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 37 వార్డుల్లో 199 బ్లాకులను ఏర్పాటు చేసి, ప్రతి బ్లాక్‌కు ఒక్కో ఎన్యూమరేటర్ చొప్పున మొత్తం 199 మంది ఎన్యూమరేటర్లను, 37 వార్డులకు 37 మంది సూపర్‌వైజర్లను మున్సిపల్ కమిషనర్ జైత్రామ్ నాయక్ నియమించారు. ఈ నెల 11వ తేదీ నుంచి ప్రారంభమైన గృహాలగణన నమోదు కార్యక్రమంలో తొలిమూడురోజులపాటు గృహాలమ్యాపింగ్ చేపట్టగా, నాలుగోరోజు నుంచి గృహాల వివరాలను సెల్‌ఫోన్లద్వారా నమోదు చేస్తున్నారు. మొత్తం 34 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈసందర్భంగా 37వవార్డులో జరుగుతున్న గృహాలగణన నమోదుకార్యక్రమాన్ని వార్డుసూపర్‌వైజర్ తులసిరామ్‌రాథోడ్ పరిశీలించారు. ఎన్యూమరేటర్లు సుమన్, సునీత గృహాల వివరాలను నమోదు చేస్తుండగా, బంజారాభవన్ చైర్మన్ మోతిరామ్‌రాథోడ్ పాల్గొన్నారు.

## మొగుడంపల్లిలో ఉచిత వైద్యశిబిరం

**మొగుడంపల్లి, మే 19, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన మొగుడంపల్లిలో మంగళవారం నీలం ఆసుపత్రి సౌజన్యంతో మెగా ఉచితవైద్యశిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటుచేసిన ఉచితవైద్యశిబిరాన్ని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మక్సూద్, సర్పంచ్ రాజు, జెజె కన్‌స్ట్రక్షన్ అధినేత జావిత్‌లతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా మక్సూద్ మాట్లాడుతూ మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, ఒత్తిడిమూలంగా ప్రజలు అనేకరకాల ఆరోగ్యసమస్యలను ఎదుర్కొంటున్నారని గుర్తుచేశారు. మండల కేంద్రంలో నీలం ఆసుపత్రి వారు ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటుచేయడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మదర్ ఇంట్లో గృహప్రవేశం

**-పాల్గొన్న మాజీ చైర్మన్ మఠం బిక్షపతి**

**పుల్‌కల్, మే 19, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని ముద్దాయిపేటలో మొహమ్మద్ మదర్ నిర్మించుకున్న ఇంట్లోకి మంగళవారం గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. గృహప్రవేశ కార్యక్రమానికి రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి ముఖ్యఅతిథిగా హాజరై ఇంటిని ప్రారంభించి మొహమ్మద్ మదర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మదర్ చిన్నారులకు నూతన వస్త్రధారణ కార్యక్రమం నిర్వహించగా మఠం బిక్షపతి చిన్నారులను ఆశీర్వదించి కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ నిరుపేదలకు కొండంత అండ

**-మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు**

**రామాయంపేట, మే 19, ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు కొండంత అండగా నిలుస్తోందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. మంగళవారం రామాయంపేట రైతువేదికలో ఏర్పాటుచేసిన సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా 22 మంది లబ్ధిదారులకు రూ.13 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం సిఎంఆర్‌ఎఫ్ ద్వారా పెద్ద ఎత్తున సాయం అందిస్తోందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు, వైస్ చైర్‌పర్సన్ పోచమ్మల నవనీతగణేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండారు మహేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్‌రెడ్డి, కౌన్సిలర్‌లు గజవాడ నాగరాజు, బైరం స్వప్నకుమార్, పుట్టి సందీప్, దేవుని రంజిత్, కో ఆప్షన్ సభ్యులు దేమే యాదగిరి, గౌస్, పట్టణ అధ్యక్షులు చింతల స్వామి, పార్టీ నాయకులు చింతల యాదగిరి, పోచమ్మల గణేష్, దాకి స్వామి, చిలుక స్వామి, విప్లవ్‌కుమార్, కుమార్‌సాగర్, హనుమంత్‌రావు, రామాయంపేట మండల సర్పంచులు, మండల నాయకులు, యూత్‌కాంగ్రెస్ నాయకులు చిలుక విరాట్, భాను, సుధీర్, దేవుని నరేష్, గణేష్, సోహెల్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యంనిల్వల కోసం లక్ష్మీ రైస్‌మిల్ గోదాం



గోదాంను పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్

**వెల్దుర్తి, మే 19, ప్రభాతవార్త:**
మండలంలో ధాన్యం నిల్వల కోసం జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు మంగళవారం వెల్దుర్తిలోని లక్ష్మీ రైస్‌మిల్ గోదాంను అద్దెకి తీసుకోవడం జరిగిందని స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన రైస్‌మిల్లు సందర్శించారు. వెల్దుర్తిగ్రామంలోని వడ్లను కేంద్రాల ద్వారా పంపించినట్లయితే త్వరగా ఖాళీ అవుతాయని అన్నారు. అలాగే తూప్రాన్ మండలంలోని రామయపల్లిలో మరొక గోదాంను వెల్దుర్తి మండలానికి సంబంధించిన వడ్లను నిల్వచేయటానికి కేటాయించడం జరిగిందన్నారు. అందుకు కొనుగోలుకేంద్రాల నుండి ధాన్యాన్ని త్వరగా పంపాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నర్సింగ్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలి

**-మున్సిపల్ చైర్మన్ సిహెచ్ కుమార్‌గౌడ్**



చైర్మన్ కుమార్‌గౌడ్‌కు వినతిపత్రం అందిస్తున్న మత్స్యకారులు

**గుమ్మడిదల, మే 19, ప్రభాతవార్త:**
మత్స్యకారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను అందించాలని, మత్స్యకారులసంఘం భవనాన్ని ప్రభుత్వం మంజూరు చేయాలని నిరక్షరాస్యులైన కుటుంబాలను ప్రభుత్వ బీమాపథకం ద్వారా అండగా నిలవాలని మున్సిపల్ చైర్మన్ సిహెచ్ కుమార్‌గౌడ్ అన్నారు. మంగళవారం గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి వీరన్నగూడెం నూతన మత్స్యకారుల సంక్షేమ సహకార సంఘం జిల్లా మత్స్యశాఖ అసిస్టెంట్ రిజిస్టర్ రమేష్, జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ ఉప్పరి వెంకటేష్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా సంఘం అధ్యక్షులు పొన్నబోయిన సత్యనారాయణ, ఉపాధ్యక్షులు తుజాల్పూర్ అశోక్, ప్రధాన కార్యదర్శి సత్తార్పు రాములు, పలువురు డైరెక్టర్లకు నియామక పత్రం మున్సిపల్ చైర్మన్ సిహెచ్ కుమార్‌గౌడ్ అందజేశారు. డైరెక్టర్లుగా తలారి శేఖర్, సత్తారపు శివ, గువ్వ సత్యనారాయణ, రామన్కోల్ భాగిర్తి, ఉప్పరి కిరణ్, పొన్నబోయిన శేఖర్‌లకు నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ చిమ్ముల సంధ్యారెడ్డి, కౌన్సిలర్స్ సురభి కుమార్‌గౌడ్, గిద్దె విజయలక్ష్మి, శ్రీచూర్ణం చక్రపాణి, కత్తుల రమేష్, సద్ది జైపాల్‌రెడ్డి, నాయకులు ఆకుల సత్యనారాయణ, సరెడ్డి వెంకటరామిరెడ్డి, పొన్నాల శ్రీనివాసరెడ్డి, పోన్నబోయిన వేణు, గ్రామ మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులకు ఆహ్వానం

**చిన్నశంకరంపేట, మే 19, ప్రభాతవార్త:**
మండలకేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ వాణిదత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2026-2027 సంవత్సరానికి మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఆమె తెలిపారు. ఎంపిసి, బైపిసి, సిఈసి, ఎసిఈ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ఒక్కో గ్రూపులో 40 సీట్ల వరకు ఉంటాయని, విద్యార్థులు ఈనెల 25లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.